APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

2లో



ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

2లో

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 01-04-2025 | సంపుటి : 15 | సంచిక : 246 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేష్

## భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?



- హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులపై ప్రభుత్వానికి మానవత్వం లేదా
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

2లో

## ఆ భూములతో హెచ్‌సియూకు సంబంధం లేదు

- అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి
- తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

2లో

## హెచ్‌సియూ భూముల వేలం తగదు



- పర్యావరణహితం కోసం వాటిని కాపాడాలి
- ప్రభుత్వానికి ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి సూచన
- మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటెల

2లో



## సర్కారుకు అన్నల లేఖ!

- ఓయూలో ఆంక్షలపై హెచ్చరికలు

2లో

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

- కోర్టు తీర్పు రాగానే అమ్మకానికి సిద్ధం
- విద్యార్థుల పోరాటం అభినందనీయం
- భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

హెచ్‌సియూ భూములు అమ్మకాన్ని కెటిఆర్ తీవ్రంగా తప్పు పట్టారు. తున్నారని ప్రభుత్వాన్ని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. హైదరాబాద్‌లో హెచ్‌సీయూ పరిసర ప్రాంతాలే కాస్త ఆక్సిజన్ ఇచ్చే ప్రాంతాలుగా ఉన్నాయని అన్నారు. 400 ఎకరాలు అమ్మి.. రూ.30వేల కోట్లు రాబట్టుకోవాలని అధికార పార్టీ నేతలు చూస్తున్నారని విమర్శించారు. ఫ్యూచర్ సిటీలో 50వేల ఎకరాలు సిద్ధం చేస్తూ.. ఈ 400 ఎకరాలు ఎందుకని ప్రశ్నించారు. హైకోర్టులో పిటిషన్ విచారణకు రాకముందే భూములు చదును చేస్తున్నారని, హెచ్‌సీయూ భూములపై రాహుల్‌గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. హెచ్‌సీయూ విద్యార్థుల పోరాటానికి అన్ని రకాలుగా అండగా నిలుస్తామన్నారు. ఈ వ్యవహారంపై హెచ్‌సీయూ పూర్వ విద్యార్థులు భట్టి విక్రమార్క, శ్రీధర్‌బాబు స్పందించాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ నగరం, విశ్వవిద్యాలయ భవిష్యత్ కోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పడుతున్న ఆరాటం చాలా గొప్పదని కెటిఆర్ అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల పరిరక్షణ కోసం పాటుపడుతున్న విద్యార్థులపైన ప్రభుత్వం చేస్తున్న దుర్మార్గమైన అణచివేతకు పాల్పడుతుందని కేటీఆర్ మండిపడ్డారు. యూనివర్సిటీకి చెందిన విద్యార్థులు కేటీఆర్ తెలంగాణ భవన్‌లో కలిశారు. వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంఆ ఆయన మాట్లాడుతూ.. 'తొలి దశ తెలంగాణ ఉద్యమం తర్వాత హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కాలక్రమంలో అనేక పేరు ప్రఖ్యాతలు సాధించుకుంది. అక్కడ చదివిన



విద్యార్థులు దేశ విదేశాల్లో గొప్ప సేవ చేస్తున్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- దేశానికి తలమానికంగా ఉన్న విద్యాసంస్థల్లో ఒకటిగా ఉన్నది. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ- విద్యార్థులు ఎలాంటి స్వార్థం లేకుండా సమాజ హితం కోసం చేస్తున్న గొప్ప పోరాటం ఇది . హైదరాబాద్ నగర భవిష్యత్తు కోసం విశ్వవిద్యాలయ భవిష్యత్తు కోసం పడుతున్న ఆరాటం చాలా గొప్పది' అన్నారు. ఈ మధ్య కొత్తతరం పిల్లల్లో విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తి తగ్గిందని అప్పుడప్పుడు బాధపడతాం. కానీ, ఇలాంటి సరైన సందర్భంలో యూనివర్సిటీ విద్యార్థులు చూపెడుతున్న తెగువ, వారి పోరాటానికి సెల్యూట్ చేస్తున్నాం. ఇక్కడున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని సూటిగా కొన్ని ప్రశ్నలను విద్యార్థుల తరపున పార్టీ తరపున అడుగుతున్నాం. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ- విద్యార్థులపైన, యూనివర్సిటీ- భూములపైన రాజకీయం చేస్తున్నది?

మిగతా 2వ పేజీలో...

# బడే బాయ్!

## త్వరలో మోడీ రిటైర్‌మెంట్



- నాయకత్వ మార్పు తప్పదు
- ఆర్ఎస్ఎస్ ఆలోచన కూడా ఇదే
- మోడీ ఆర్ఎస్ఎస్ కార్యాలయ సందర్శనపై సంజయ్‌రౌత్ సంచలన వ్యాఖ్యలు
- మోదీ 75వ పుట్టినరోజు, ప్రధాని పదవికి రాజీనామా!

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

జాతీయ స్థాయిలో నాయకత్వ మార్పు కోసం ఆర్ఎస్ఎస్ ఒత్తిడి తెస్తోందని శివసేన నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అయితే ఆర్ఎస్ఎస్ ఇప్పుడు తదుపరి బీజేపీ జాతీయ అధ్యక్షుడిని ఎన్నుకోవడంలో బీజీగా ఉంది. ప్రధాని మోడీ పర్యటన సంఘ్ పరివార్‌లోని విస్తృత రాజకీయ ఎత్తుగడలో భాగమని సంజయ్ రౌత్ ఆరోపించారు. ఈ మేరకు ప్రధాని నరేంద్ర మోదీపై నేత సంజయ్ రౌత్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇటీవల నాగ్‌పూర్‌లోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ కార్యాలయాన్ని సందర్శించడంపై శివసేన యూబీటీ- నాయకుడు సంజయ్ రౌత్ మాట్లాడుతూ.. తన పదవీ విరమణ ప్రణాళికలను ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు మోడీ తెలియజేశారని పేర్కొన్నారు. ఇక, ప్రధాని మోడీ వారసుడిని ఆర్ఎస్ఎస్ నిర్ణయిస్తుందని ఆయన తెలిపారు. నాకు తెలిసినంత వరకు గత 10-11 సంవత్సరాలలో మోడీ జీ ఎప్పుడూ కూడా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించలేదు. ఇప్పుడు సందర్శించడం చూస్తుంటే కేవలం వారసుడి ఎంపిక సందర్భంగానే ఇది జరిగిందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. ఇక భవిష్యత్ నాయకుడిని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ నిర్ణయిస్తుందని సంజయ్ రౌత్ పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ గురించి నేను అర్థం చేసుకున్న రెండు విషయాలు మీకు తెలియజేస్తున్నాను.. మొదటిది, ఆ సంస్థ దేశ నాయకత్వంలో మార్పును కోరుకుంటుంది.. రెండోది, మోడీజీ కాలం ముగిసింది.. ఆయనను కూడా మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. మోదీ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించడంలో వేరు పనులేమి ఉంటాయని అన్నారు. గత పదేళ్లలో ఎన్నడూ ఆర్ఎస్ఎస్ కార్యాలయానికి వెళ్లని ప్రధాని ఇప్పుడు వెళ్లడం వెనక ముఖ్యమైన కారణం ఇదే అయి ఉండొచ్చని అన్నారు. ఆయన పదవీవిరమణ చేయాలని యోచిస్తున్నారని.. తన రిటైర్మెంట్ ప్రణాళికల గురించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్‌తో చర్చలు జరపడానికే అక్కడికి వెళ్లి ఉంటారని అభిప్రాయం వ్యక్తంచేశారు. ఆర్ఎస్ఎస్ దేశ నాయకత్వంలో మార్పును

మిగతా 2వ పేజీలో...

# ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

## ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు రేణుక హతం

**రాయ్‌పూర్- నీలగిరివార్త :**

సోమవారం ఉదయం ఛత్తీస్‌గఢ్‌లోని దంతెవాడ జిల్లాలో మరో ఎన్‌కౌంటర్ జరిగింది. రిజర్వ్ గార్డ్ ఆధ్వర్యంలోని భద్రతా దళాల బృందం దంతెవాడ జిల్లాలో బీజాపూర్ సరిహద్దు గ్రామాలైన నెల్గోడ, అకేలి, బెల్నార్‌లోని భైరామ్‌గఢ్ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో మావోయిస్టు వ్యతిరేక ఆపరేషన్ చేపట్టారు. మావోయిస్టులకు, భద్రతా బలగాల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో రేణుక అలియాస్ బాను అనే మహిళా మావోయిస్టు మృతి చెందారు. ఆమె రూ.25 లక్షల రివార్డు ఉన్న దండకారణ్య స్పెషల్ కమిటీకి చెందిన వారిగా భద్రతా దళాలు గుర్తించాయి. ఘటనాస్థలి నుంచి మహిళా మావోయిస్టు మృతదేహంతోపాటు ఇన్సాస్ రైఫిల్, మందు గుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



ప్రస్తుతం అక్కడ ఆపరేషన్ కొనసాగుతోంది. దంతేవాడ, బీజాపూర్ జిల్లాల సరిహద్దులోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం అందుకున్న భద్రతా సిబ్బంది యాంటీ నక్సలైట్ ఆపరేషన్ చేపట్టారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మహిళా మావోయిస్టు

మిగతా 2వ పేజీలో...

# సీఎం అనే సోయి లేని రేవంత్

- రోజురోజుకూ దిగజారుడు మాటలు
- నీళ్లివ్వలేని కాంగ్రెస్ సర్కార్‌తో రైతులకు ఇబ్బందులు : జగదీశ్‌రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ముఖ్యమంత్రి అనే సోయి లేకుండా సీఎం రేవంత్‌రెడ్డి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి మండిపడ్డారు. ఆయన భాష తీరే ఆయన్ను బొందపెడుతుందని వ్యాఖ్యానించారు. అదే భాష, అవే పదాలు.. ముఖ్యమంత్రి స్థాయి వచ్చినా ఆయన మూర్ఖత్వం తగ్గడం లేదని ఎద్దేవా చేశారు. హుజూర్‌నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. అవే పచ్చి అబద్ధాలు, అర్థం లేని ఆరోపణలతో పబ్బం గడుపుతున్నాడని విమర్శించారు. అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా ఏ సభ సాగట్లేదని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ



ఆరు గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప.. రేవంత్ రెడ్డి మూర్ఖత్వపు మాటలకు కాదని స్పష్టం చేశారు. కాళేశ్వరాన్ని కేసీఆర్‌కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పినా సీఎం రేవంత్ రెడ్డి నుంచి ఎలాంటి స్పందన లేదని

మిగతా 2వ పేజీలో...

# దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

- బంధువుపై దాడి..మహిళపై సామూహిక అత్యాచారం

**నాగర్‌కర్నూల్- నీలగిరివార్త :**

నాగర్‌కర్నూల్ జిల్లా ఊరుకొండపేట ఆంజనేయ స్వామి దేవలయ సమీపంలో దారుణం జరిగింది. దైవదర్శనానికి వచ్చిన ఓమహిళపై అదే గ్రామానికి చెందిన ఎనిమిది మంది యువకులు సామూహిక అత్యాచారానికి



పాల్పడ్డారు. గత శనివారం ఓ కుటుంబం ఊరుకొండ ఆంజనేయ స్వామి దేవాల యానికి వచ్చింది. కుటుంబసభ్యులంతా

మిగతా 2వ పేజీలో...

# హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

- గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ఏర్పాటుకు సుముఖం
- సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ

**హైదరాబాద్- నీలగిరివార్త :**

ప్రపంచంలోని అత్యంత ప్రతిష్టాత్మక సంస్థలలో ఒకటైన వాన్‌గార్డ్ కంపెనీ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ (ఏఈఈ) ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. మన దేశంలో వాన్ గార్డ్ నెలకొల్పే తొలి జీసీసీ ఇదే కావటం విశేషం. వాన్ గార్డ్ ప్రతినిధి బృందం సోమవారం ఉదయం బంజారాహిల్స్ లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డితో భేటీ అయింది. వాన్‌గార్డ్ సీఈఓ సలీం రాంజీ, ఐటీ- డివిజన్ సీఐఓ, ఎండీ నితిన్ టాండన్, చీఫ్ హెచ్ఆర్ ఆఫీసర్ జాన్ కౌచర్, జిసిసి-వాన్‌గార్డ్ ఇండియా హెడ్ వెంకటేష్ నటరాజన్ నేతృత్వంలో కంపెనీ ప్రతినిధి బృందం ఈ చర్చల్లో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఉన్నతాధికారులు ఈ సమావేశంలో ఉన్నారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల అనంతరం హైదరాబాద్‌లో జీసీసీ ఏర్పాటు నిర్ణయాన్ని ఆ సంస్థ ప్రకటించింది. ఈ ఏడాది చివరి నాటికి హైదరాబాద్‌లో తమ జీసీసీ



కార్యాలయాన్ని అధికారికంగా ప్రారంభించనున్నట్లు తెలిపింది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో 2,300 మంది ఉద్యోగులను నియమించుకోవాలని లక్ష్యంగా నిర్ణయించింది. వాన్‌గార్డ్ ప్రపంచంలో పేరొందిన పెట్టుబడి సంస్థ. ప్రపంచ వ్యాప్తంగా సుమారు 10 ట్రిలియన్ డాలర్ల విలువైన ఆస్తులను ఈ కంపెనీ నిర్వహిస్తుంది ప్రపంచ వ్యాప్తంగా 50 మిలియన్లకు పైగా పెట్టుబడిదారులకు తమ సేవలు అందిస్తుంది. హైదరాబాద్‌లో వాన్ గార్డ్ ఏర్పాటు చేసే కేంద్రం ఇన్నోవేషన్ హబ్‌గా పనిచేయనుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా అనలిటిక్స్, మొబైల్ ఇంజనీరింగ్ వంటి అధునాతన సాంకేతిక రంగాల్లో అందుకు అవసరమైన ఇంజనీర్లను తక్షణమే నియమించుకోవాలని ప్లాన్ చేస్తోంది. హైదరాబాద్ లో వాన్ గార్డ్ జీసీసీ ఏర్పాటుకు ముందుకు రావటం ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా హైదరాబాద్‌ను ప్రపంచ స్థాయి జీసీసీ గమ్య స్థానంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు. వాన్‌గార్డ్ రాకతో ప్రపంచ స్థాయిలో హైదరాబాద్ మరింత బలపడుతుందని అన్నారు. మన దేశంలోని

మిగతా 2వ పేజీలో...


# స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

- స్థానిక సంస్థల బలోపేతం బిజెపికే సాధ్యం
- బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసి కుట్రలు చేసినా తెలంగాణలో ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను గెలుచుకున్నామని కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రచారం చేసినప్పటికీ, ఓటర్లు బీజేపీకి మద్దతు తెలిపారని వ్యాఖ్యా నించారు. నాంపల్లిలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన బీజేపీ ఆఫీస్ బేరర్స్ మీటింగ్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ ఈటల రాజేందర్ సహా ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి

మిగతా 2వ పేజీలో...



# రాజీవ్ యువ వికాస్ పథకం గడువు పెంపు

- 5 నుంచి 14 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటన
- అధికారులతో వీడియో భట్టి వీడియో కాన్ఫరెన్స్

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ పథకానికి దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 5వ తేదీ నుండి 14వ తేదీ వరకు పొడిగించినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తుందని, అధికారులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆదేశించారు. సోమవారం ప్రజా భవన్ నుంచి ఆయన చీఫ్ సెక్రటరీ, సెక్రటరీలు, జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించి అధికారులకు దిశానిర్దేశంచేశారు. నిరుద్యోగ యువత వారి కాళ్లపై వారు నిలబడాలన్న మహోన్నత ఆశయంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి పెద్ద



మొత్తంలో నిధులు ఖర్చు చేస్తుందని డిప్యూటీ- సీఎం తెలియజేశారు. దశాబ్ద కాలంగా నిరుద్యోగ యువతపై ఇంత పెద్ద మొత్తంలో ఎప్పుడూ నిధులు ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తాను ఈ పథకం ప్రగతిపై నిరంతరం

మిగతా 2వ పేజీలో...

# ఉగాది ఊరింపేనా?

- మళ్లీ చల్లబడ్డ మంత్రివర్గ విస్తరణ
- రోజుకో అప్‌డేట్, లీకుల మీద లీకులు వెయ్యికళ్లతో వెయిట్
- డైలీ ఎపిసోడ్‌ను మించిపోతున్న కాంగ్రెస్ పదవుల పందేరం
- ఇదిగో లిస్ట్! అదిగో ముహూర్తమంటూ ఊరింపు!
- ప్రకటనే తరువాయనుకున్న టైమ్‌లో సామాజికవర్గాలు ట్విస్ట్
- ఏప్రిల్ 3న ఉంటుందా? లేదా? అని శ్రేణుల్లో సందేహం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

తెలంగాణ మంత్రివర్గ విస్తరణ డైలీ ఎపిసోడ్‌ను మించిపోతోంది. ఇదిగో లిస్ట్. అదిగో ముహూర్తం ఉంటూ ఊరిస్తున్నారు తప్ప పదవులు పంచింది లేదు. ప్రమాణస్వీకారం చేయించింది లేదు. క్యాబినెట్ విస్తరణకు క్లైమాక్స్‌లో ఏదో ఒక పెద్ద సమస్య వచ్చి అడ్డుపడుతుంది. మరి ఈసారి విస్తరణకు ఏ సమస్య బ్రేకులు వేస్తుంది. అసలు విస్తరణ విషయంలో రాష్ట్ర ముఖ్యనేతల మనసులో ఏముంది. పార్టీ హైకమాండ్ ఎలాంటి ఆలోచన చేస్తుంది. ఇంతకీ క్యాబినెట్ విస్తరణ ఇప్పట్లో ఉంటుందా. ఉంటే ఛాన్స్ దక్కేదెవరికి? తెలంగాణ మంత్రివర్గ



విస్తరణ ఉగాదితర్వాత అంటూ ఊరించారు. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణ స్వీకారం అంటూ ఊదరగొట్టారు. ఐతే ముహూర్త సమయం సమీపిస్తోన్నా ఆ ఊసే లేదు. కాంగ్రెస్ నేతల మౌనం చూస్తుంటే విస్తరణ ఏప్రిల్ 3న ఉంటుందా? ఉండదా? అనే డౌట్ తెలంగాణ పొలిటికల్ సర్కిళ్లలో మెయిన్ డిబేట్ పాయింట్ గా మారింది.

**రోజుకో అప్‌డేట్, లీకుల మీద లీకులు**

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు దాటిపోయింది. 2023 డిసెంబర్‌లో ప్రభుత్వం కొలువైనప్పుడు ఏర్పాటైన మంత్రివర్గమే ఇప్పటికీ కంటిన్యూ అవుతోంది. లోక్‌సభ

మిగతా 2వ పేజీలో...

## నల్లగొండ కాంగ్రెస్‌లో కుమ్ములాటలు

- అధికార పార్టీలో భగ్గుమన్న వర్గ విభేదాలు
- పదిమందికి గాయాలు
- పలు ఇండ్లు, టీవీలు, బైకులు ధ్వంసం



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :** ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీలో వర్గవిభేదాలు భగ్గుమన్నాయి. సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం కృష్ణాపురంలో కాంగ్రెస్ నేతలు పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ దాడిలో పది మందికి గాయాలు ఐనట్లు సమాచారం. తీవ్ర గాయాలైన బాధితులను ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనలో పలు ఇండ్లు,టీవీలు,బైకులు ధ్వంసం అయినట్లు తెలుస్తోంది. విషయం తెలుసుకున్న పోలీసులు కృష్ణాపురం గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు ప్రస్తుతం భారీ భద్రతఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు పహారా కాస్తున్నారు.

## ప్రధాని ప్రైవేట్ సెక్రటరీగా నిధి తివారీ

**విదేశాంగ విధానంలో పట్టున్న అధికారి**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** విదేశాంగ విధానంలో మంచి పట్టు ఉన్న ఇండియన్ ఫారెన్ సర్వీస్ అధికారినిధి తివారీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రైవేట్ సెక్రటరీగా నియమితులయ్యారు. వివిధ హోదాల్లో పనిచేసిన ఆమె అనుభవాన్ని దృష్టిలో పెట్టుకుని ఆమెను ప్రధాని ప్రైవేట్ సెకక్రటరీగా ఎంపిక చేశారు. పీఎంవోలో చేరడానికి ముందు నిధి తివారీ విదేశాంగ మంత్రిత్వశాఖలో పని చేశారు. ఆమె నిరాయుధీకరణ, అంతర్జాతీయ భద్రతా వ్యవహారాల విభాగంలో బాధ్యతలు నిర్వర్తించారు. అంతర్జాతీయ సంబంధాల మెరుగుదలలో ఆమెకు ఉన్న నైపుణ్యమే పీఎంవోలో కీలకపాత్ర పోషించే సాయికి తీసుకొచ్చింది. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్‌కు ఫారెన్ అండ్ సెక్యూరిటీ-కి చెందిన అంశాలను నేరుగా ఆయనకు నివేదించడంలో కీలకపాత్ర వహించారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్ అపాయింట్‌మెంట్స్ కమిటీ ఆమె నియామకాన్ని ఆమోదించింది. డీవోపీటి ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది. వారణాసిలోని మెహముర్‌గంజ్‌కు చెందిన నిధి తివారీ.. సివిల్ సర్వీసెస్ పరీక్షలో 96వ ర్యాంక్ సాధించారు. 2014 బ్యాచ్‌కు చెందిన ఈమె గతంలో వారణాసిలోవాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్‌గా కూడా పని చేశారు. 2023 జనవరి 6 నుంచి ప్రధానమంత్రి కార్యాలయంలో డిప్యూటీ సెక్రటరీగా పనిచేస్తున్నారు. తొలుత 2022లో ఆమె అండర్ సెక్రటరీగా చేరారు. ప్రస్తుతం డిప్యూటీ సెక్రటరీగా వ్యవహరిస్తున్న నిధి.. కొత్త బాధ్యతలను త్వరలో చేపట్టనున్నారు. అందుకు సంబంధించిన ఆదేశాలు త్వరలో వెల్లడించనున్నామని డీవోపీటీ ఒక ప్రకటనలో పేర్కొంది.

## 2న ఢిల్లీలో బిసి సంఘాల ధర్నా

- 42శాతం రిజర్వేషన్ల ఆమోదానికి డిమాండ్
- ధర్నాలో పాల్గొననున్న రాహుల్ గాంధీ
- ఢిల్లీ వెళ్లనున్న రేవంత్ రెడ్డి, భట్టి

**హైదరాబాద్- నీలగిరివార్త :** తెలంగాణలో బీసీల రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ శాసన సభ ఆమోదించిన బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించాలని ఏప్రిల్ 2న ఢిల్లీలో బీసీ సంక్షేమ సంఘాలు మహాధర్నాకు పిలుపునిచ్చాయి. ఈ మహాధర్నాలో ఏఐసీసీ అగ్రనేత, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, ఏఐసీసీ నేతలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, బీసీ ఎమ్మెల్యేలు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, వాకిటి శ్రీహరి, ఈర్లపల్లి శంకరయ్యలు పాల్గొని సంఘీభావం తెలియజేయనున్నారు. అన్ని రాజకీయ పార్టీల నేతలు, ప్రతిపక్ష పార్టీల ఎంపీలు కూడా ఇందులో పాల్గొననున్నారు.తెలంగాణ శాసనసభలో ఇటీవల బీసీలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే చట్టాన్ని 9వ షెడ్యూల్‌లో చేర్చాలని ఏప్రిల్ 2,3 తేదీల్లో కేంద్ర ప్రభుత్వ పెద్దలను, వివిధ పార్టీల నాయకులను కలిసి తెలంగాణ చేసిన కుల సర్వే వివరాలను వివరిస్తారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ చేసిన చట్టానికి మద్దతు ఇవ్వాలని కోరనున్నారు. ఏప్రిల్ 2,3 తేదీల్లో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సహకారంతో వివిధ పార్టీ నేతలను కలిసి బీసీ రిజర్వేషన్ల బిల్లుకు మద్దతు కోరనున్నట్లు- తెలంగాణ కాంగ్రెస్ బృందం ప్రకటించింది. బీసీ సంక్షేమ సంఘాలతో కలిసి మహాధర్నా చేపట్టి, పార్లమెంట్‌లో బీసీ రిజర్వేషన్ల కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని స్పష్టం చేసింది.

## అంతకంతకూ పెరుగుతున్న పసిడి ధరలు

**తులం ధర లక్షకు చేరుకుంటుందని అంచనా**

**న్యూఢిల్లీ- నీలగిరివార్త :** బంగారం ధరలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. దాంతో సామన్యులకు బంగారం కొనుగోలు తలకు మించిన భారంగా మారిపోతున్నది. అంతర్జాతీయ మార్కెట్‌లో రానున్న ఏడాదిన్నర కాలంలో ఔన్స్ బంగారం ధర 3500 డాలర్లకు చేరుకునే అవకాశం ఉన్నదని ఓ సంస్థ తన నివేదికలో పేర్కొన్నది. అంటే భారత కరెన్సీలో తులం బంగారం ధర రూ.1 లక్ష దాటుతుందని ఆ రిసెర్చ్ స్పష్టం చేసింది. అయితే 2025-26 ఆర్థిక సంవత్సరంలో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 10 శాతం పెరిగినప్పుడు మాత్రమే బంగారం ధర ఆ స్థాయికి చేరుతుందని తెలిపింది. 2025లో నాన్ కమర్షియల్ కొనుగోళ్లు 1 శాతం పెరిగితే అంతర్జాతయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం సగటు ధర 3000 డాలర్లకు చేరిందని బోఫా గ్లోబల్ రిసెర్చ్ తెలిపింది. బంగారం ధరలు పెరగడానికి వివిధ కారణాలను సదరు సంస్థ వెల్లడించింది. చైనాకు చెందిన ఓ ఇన్సూరెన్స్ కంపెనీ తన ఆస్తుల్లో ఒక శాతాన్ని బంగారంపై పెట్టు-బడిగా పెట్టనుండటం కూడా బంగారం ధర పెంపునకు కారణమని తెలిపింది. ఆ కంపెనీ ఆస్తుల్లో ఒక శాతం అంటే ఒక ఏడాది గోల్డ్ మార్కెట్ విలువలో 6 శాతానికి సమానమని తెలిపింది. అదేవిధంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న సెంట్రల్ బ్యాంకులు తమ పోర్ట్‌ఫోలియోలను మరింత సమర్థంగా మార్చుకోవడం కోసం ప్రస్తుతం తమ దగ్గరున్న 10 శాతం బంగారం నిల్వలను 30 శాతానికి పెంచుకోబోతున్నాయి. అదేగనుక జరిగితే బంగారం ధరలకు అమాంతం రెక్కలు రానున్నాయని బోఫా గ్లోబల్ రిసెర్చ్ పేర్కొంది. స్టాక్ మార్కెట్ల ఒడిదొడుకుల నేపథ్యంలో రిటైల్ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెట్టేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుండటం కూడా ధరలు పెరగడానికి కారణమని తెలిపింది.



## ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యం

**కాకినాడ- నీలగిరివార్త :** కాకినాడ పోర్టు నుంచి ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ రాష్ట్రానికి చెందిన బియ్యం వెళ్లాయి. ఫిలిప్పీన్స్‌కు 8 లక్షల టన్నుల బియ్యం ఇవ్వడానికి ఒప్పందం కుదిరింది.. ఈ ఒప్పందంలో భాగంగా తొలి విడతలో 12,500 టన్నుల బియ్యం పంపించారు.. లోడింగ్ పక్రియ పూర్తి చేసుకుని ఫిలిప్పీన్స్‌కు వెళ్తున్న షిప్‌ను తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు.. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఫిలిప్పీన్స్ కి 8 లక్షల టన్నులు బియ్యం ఇవ్వడానికి ఒప్పందం చేసుకున్నాం.. అందులో భాగంగా తొలివిడతగా 12500 టన్నుల బియ్యం పంపిస్తున్నాం అని వెల్లడించారు.. ఇతర దేశాలతో కూడా సంప్రదింపులు జరుగుతున్నాయి.. తెలంగాణలో 280 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరుగుతోందన్నారు.. మా రాష్ట్ర రేషన్ అవసరాలు తీరిన తర్వాత మిగిలిన వాటిని ఎగుమతి చేస్తున్నామని పేర్కొన్నారు..

# భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా?

- హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌ పై లాఠీచార్జ్ దారుణం
- పోలీసుల చర్యలతో భయానక వాతావరణం
- విద్యార్థులంటే ప్రభుత్వానికి మానవత్వం లేదా
- కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆగ్రహం

**హైదరాబాద్- నీలగిరివార్త :**



భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించాల్సిన గత్యంతరం ఏంవచ్చిందని, హెచ్‌సీయూలో స్టూడెంట్స్‌పై లాఠీచార్జ్ చేయడం దారుణమని బీజేపీ కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. సోమవారం మీడి యాతో కేంద్రమంత్రి మాట్లాడుతూ.. హెచ్‌సీయూ భూములకు సంబంధించి మీడియాలో వచ్చిన దృశ్యాలు చూసి తెలంగాణ సమాజంలో బాధపడని వ్యక్తి లేడన్నారు. విద్యార్థులను మానవత్వం లేకుం డా లాక్కెళ్లడం దారుణమన్నారు. హెచ్‌సీయూలో ఒక భయానక వాతావరణాన్ని సృష్టించారన్నారు. అమ్మాయిలను ఈడ్చుకెళ్తున్న వీడియోలు చూస్తే బాధేస్తోందన్నారు. ఆ వీడియోలను చూసి ప్రతీఒక్కరూ చలించిపోయారన్నారు. యూనివర్సిటీలోని 400 ఎకరాలు అమ్మి రాష్ట్రాన్ని పాలిస్తారా అంటూ వ్యాఖ్యలు చేశారు. హెచ్‌సీయూ భూములకు అమ్మకపోతే తెలంగాణ రాష్ట్రాన్ని పాలించే స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదని విమర్శించారు. ఈనెల గడవాలంటే హెచ్‌సీయూ భూములను అమ్మాలనే ధోరణిలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని మండిపడ్డారు. రాబోయే తరాలకు గజం జాగ కూడా ఉంచే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని భూములను అమ్మేస్తారని వ్యాఖ్యలు చేశారు. భూములు అమ్మి రాష్ట్రాన్ని పాలించడం ఏంటి.. కేఏపాల్‌కు రాష్ట్రం ఇచ్చినా భూములమ్మి పాలిస్తారని అన్నారు. భూములమ్మి రాష్ట్రాన్ని పాలించే ప్రభుత్వం ప్రజలకు అవసరం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఈ రాష్ట్రానికి తలమానికమని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హెచ్‌సీయూ భూములు అమ్మి అప్పులు కట్టాలని నీచమైన ఆలోచన రేవంత్ ప్రభుత్వం చేస్తోందని మండిపడ్డారు. స్మశాన వాటికలకు, పార్కులకు జాగా లేకుండా పోతున్న రోజులివని.. కానీ రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి దుర్మార్గ నిర్ణయాలు తీసుకుంటున్నారని ప్రశ్నించారు. తిరోగమన నిర్ణయాలే తప్ప పురోగతి చర్యలు ఒక్కటి లేవన్నారు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పోలీసుల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఏబీవీపీ కార్యకర్తలను అరెస్ట్ చేయడమే కాకుండా పోలీస్‌స్టేషన్‌లో వారిని చితకబాదారన్నారు. బీఆర్ఎస్ పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ అరాచకం అధికమన్నారు. వెంటనే హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులపై లాఠీచార్జ్ చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్‌సీయూ భూములను అమ్ముతుంటే విద్యా కమిషన్ చైర్మన్‌లు, మెంబర్‌లు ఎందుకు స్పందించరని ప్రశ్నించారు. వీరంతా కూడా హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని సమర్థిస్తున్నట్లే అని అన్నారు. భూములను ఎలా అమ్ముకుంటారని ప్రశ్నిస్తే ఇంతకు తెగిస్తారా అంటూ మండిపడ్డారు. దొంగల్లా రాత్రి పూట జేసీబీలతో చదును చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ అధికారంతో హెచ్‌సీయూకు వెళుతున్నారని ప్రశ్నించారు. యూనివర్సిటీ భూములను అమ్మొద్దంటే విద్యార్థులను అడ్డుకుని అరెస్ట్ చేయడం దారుణమన్నారు. విద్యార్థుల ఆందోళనలకు బీజేపీ పూర్తి మద్దతు ఇస్తామని స్పష్టం చేశారు. వెంటనే ప్రభుత్వం భూముల వేలం నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని.. లేదంటే ప్రత్యక్ష చర్య లతో రంగంలోకి దిగుతామని రాష్ట్ర ప్రభుత్వానికి ఈటల రాజేందర్ హెచ్చరిక జారీ చేశారు.

# హెచ్‌సియూ భూములు వేలం తగదు

- పర్యావరణహితం కోసం వాటిని కాపాడాలి
- ప్రభుత్వానికి ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి సూచన
- మొండిగా వెళితే అడ్డుకుంటామన్న ఈటెల

**హైదరాబాద్- నీలగిరివార్త :**



హైదరాబాద్ కంచ గచ్చిబౌలిలోని 400 ఎకరాల భూములు వేలం వేయాలనన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి తప్పు పట్టారు. ఈ మేరకు సోమవారం తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్లక్ష్య చర్యను తాను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు. పర్యావరణ విధ్వంసాన్ని వెంటనే ఆపాలని రేవంత్ ప్రభుత్వానికి ఈ సందర్భంగా ఆయన సూచించారు. హైదరాబాద్ పర్యావరణానికి ఇతోధికంగా తోడ్పాటును అందిస్తున్న ఈ ప్రదేశాలను రక్షించాలని సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కోరారు. ఈ 400 ఎకరాల భూమిని వేలం వేయాలంటూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఆయన క్రూరమైన చర్యగా అభివర్ణించారు. ప్రతిపక్షాల గొంతు నొక్కడం..విద్యార్థులను అణచివేయడం.. చెట్లను నరికివేయడంతోపాటు- పచ్చదనం, జీవవైవిధ్యాన్ని నాశనం చేయడం దారుణమని ఆయన పేర్కొన్నారు. నిధుల సమీకరణ కోసం ఈ తరహా చర్యలు చేపట్టడం పట్ల ఆయన తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ తరహా చర్యలను తెలంగాణలో కనికరం లేని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంచ గచ్చిబౌలిలోని వందలాది ఎకరాల భూమిని ఈ ప్రభుత్వం వేలం వేయడం ద్వారా ఆ ప్రాంతంలోని గొప్ప వృక్షజాలంతోపాటు- జంతుజాలాన్ని నిర్లక్ష్యంగా తుడిచిపెట్టుకు పోవడం ఖాయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మన జాతీయ పక్షులు - నెమళ్ళు అర్ధరాత్రి ఈ ప్రాంత జీవవైవిధ్యాన్ని నాశనం చేస్తున్నపుడు వాటి కేకలు వినడం హృదయ విదారకంగా ఉందన్నారు. హెచ్‌సియు వంటి ప్రఖ్యాత సంస్థలను ఆక్రమించుకుంటూనే..విద్యార్థుల గొంతులను దారుణంగా నొక్కేస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఇదే అంశంపై సీఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి నాలుగు రోజుల క్రితం లేఖ రాసిన విషయం విదితమే. ఈ భూమల పట్ల రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై మండిపడ్డారు. ఇదిలావుంటే హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విశ్వవిద్యాలయం భూముల అమ్మకం ప్రతిపాదనను ఉప సంహరించుకోవాలని బిజపి జాతీయ కార్యవర్గ సభ్యుడు, మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సోమవారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం హెచ్‌సియూ భూములు అమ్మి అప్పులు కట్టాలనే నీచమైన ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని వేలమంది నిష్ణాతులను తీర్చిదిద్దిన ప్రముఖ విశ్వవిద్యాలయంలో రేవంత్ రెడ్డి ఎందుకు ఇలాంటి ఆలోచన చేస్తున్నారో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూనివర్శిటీ-భూముల వేలాన్ని విద్యార్థులు, అధ్యాపకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా ప్రభుత్వం మొండిగా ముందుకు వెళుతోందని అన్నారు. హైదరాబాద్‌లో శ్మశానవాటికలకు కూడా జాగా దొరకని పరిస్థితి వచ్చిందని అన్నారు. పార్కులకు సైతం స్థలం లేక కాంక్రీట్ జంగల్‌గా మారుతుందని అన్నారు. కాంగ్రెస్ 15 నెలల పాలనలో ప్రతి నిర్ణయం ప్రజాకటకం, ప్రజా వ్యతిరేకమైనదేనని తెలిపారు. విద్యార్థుల మీద దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. వారికి సంఘీభావం తెలుపుతున్నామని, అవసరమైతే ప్రత్యక్ష కార్యాచరణకు దిగుతామని ఈటల హెచ్చరించారు. ఇకనైనా విశ్వవిద్యాలయం భూములు అమ్మకూడదని ఆయన డిమాండ్ చేశారు.

# సర్కారుకు అన్నల లేఖ!

- ఓయూలో ఆంక్షలపై హెచ్చరికలు
- విద్యార్థులు పోరాడాలని పార్టీ పిలుపు
- మావోయిస్టు నేత జగన్ పేరుతో లేఖాస్త్రం

**బ్యూరో ఛీఫ్ - నీలగిరివార్త :**



ఓయూలో నిర్బంధ ఆంక్షలు, కాంగ్రెస్ ప్రభుత్వంపై మావోయిస్టు పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో తాజాగా లేఖ విడుదల చేయడం కలకలం రేపుతోంది. నేటి పాలకుల విధానాల వలన మునుపెన్నడూ లేని విధంగా ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ ధ్వజమెత్తింది. ఈ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నించే వారి గొంతును నొక్కేస్తున్నారని మండిపడింది. నియంతృత్వ విధానాలను అమలు చేస్తూ కనీస పౌర స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నారని ఆరోపించింది. ఉస్మానియా యూనివర్సిటీలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, నిరసనలు చేయకూడదని ఈ నెల 13న ఓయూ రిజస్ట్రార్ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులకు విరుద్ధంగా వ్యవహరించిన వారినీ కఠినంగా శిక్షిస్తామని హెచ్చరించిందని, యూనివర్సిటీల్లో విద్యార్థుల పోరాటాలను అణిచివేయడానికి ఈ నిషేధాజ్ఞలు విధించారని ఆరోపించింది. ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యల రాజ్యాంగ విరుద్ధం అని అప్రజాస్వామికం అని ధ్వజమెత్తింది. ఇలాంటి నిరంకుశత్వ చర్యలు దేశ భవిష్యత్తును నాశనం చేస్తాయని పేర్కొంది. విద్యను ప్రైవేట్ పరం చేసిన కార్పోరేట్లకు అప్పగించడానికే ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతోందని పేర్కొంది. ఓయూ యునివర్సిటీ విద్యార్థులు నిజాం మొదలు నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను వ్యతిరేకిస్తూ ఇప్పటికీ పోరాడుతూనే ఉన్నారని దేశ రాజకీయాల్లో తెలంగాణ సామాజిక, రాజకీయ ఆర్థిక పోరాటాలలో క్రియాశీలంగా పాల్గొన్నారు. విద్యార్థులు కేవలం సమస్యలకే పరిమితం కాలేదు ప్రజల మౌలిక సమస్యల పరిష్కారానికి అనేక త్యాగాలు చేశారని లేఖలో ప్రస్తావించింది. నేడు చాలా మంది అనుభవిస్తున్న సామాజిక, రాజకీయ, ఆర్థిక ఫలాలన్నీ విద్యార్థులు చేసిన వీరోచిత పోరాటాల ఫలితమేనని కానీ నేడు దోపిడీ పాలక వర్గాలు మాత్రం దళారీ నిరంకుశ బూర్జువా వర్గాల ప్రయోజనాలను రక్షించడమే తమ ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ధ్వజమెత్తింది. ఉస్మానియా యూనివర్సిటీలో ప్రభుత్వం విధించిన నిర్బంధ ఆంక్షలను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈ ఆంక్షలను ఎత్తివేసే వరకు విద్యార్థులంతా ఐక్యంగా పోరాడాలని ఈ లేఖలో మావోయిస్టు పార్టీ పిలుపు నిచ్చింది.

# హెచ్‌సియూ భూముల అమ్మకం దుర్మార్గం

మొదటిపేజీ తరువాయి..

వందల బుల్డోజర్లను, హిటాచి యంత్రాలను పెట్టి అక్కడున్న చెట్లను, జంతువులను, చంపి మరీ వేగంగా కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నది? ఎందుకు ఇంత వేగంగా భూముల కబ్జాకు ఆరాటపడుతున్నదో చెప్పాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి నానక్‌రామ్‌గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ఏరియాలో నగరం విస్తృతంగా పెరిగింది. ఒక కాంక్రీట్ జంగల్‌గా మారింది. భారత దేశంలోని ఏ నగరంలో అంత తక్కువ విస్తీర్ణంలో భారీగా నగరం అభివృద్ధి చెందలేదు. కోట్లాది చదరపు అడుగుల నివాస గృహాలు నిర్మాణం అవుతున్నాయి. పశ్చిమ హైదరాబాద్‌కి ఊపిరినిచ్చే కొన్ని గ్రీన్ ప్రాంతాలలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ-, దాని చుట్టూ ఉన్న ప్రాంతాలే. పశ్చిమ హైదరాబాద్‌లో భవిష్యత్తులో ఢిల్లీ మాదిరి ఊపిరి పీల్చుకోవడమే కష్టం అయ్యే పరిస్థితి ఏర్పడుతున్నది' అంటూ ఆందోళన వ్యక్తం చేశారు. సెంట్రల్ యూనివర్సిటీ- చుట్టూ ఉన్న హరితాన్ని అలాగే ఉంచితే భవిష్యత్తుకు కొంత భరోసా ఉంటు-ంది. ఒక ఎన్విరాన్మెంటల్ ఇంపాక్ట్ అసెస్మెంట్ అనేది చేయకుండా ఏ విధంగా ఈ 400 ఎకరాలు అమ్ముతారని విద్యార్థులు అడుగుతున్నారు. ఈ 400 ఎకరాలను అమ్మేముందు జరిగే పర్యావరణ నష్టం ప్రభావంపై అధ్యయనం చేయాలి అని అడుగుతున్నారు. 2003లో ఐఎంజీ భారత అనే కంపెనీకి క్రీడా సదుపాయాల కోసం ఈ 400 ఎకరాలను కేటాయించింది. కేవలం స్టేడియాలు క్రీడా శిక్షణకు సంబంధించిన మౌలిక వసతులను ఏర్పాటు- చేసేందుకు గత ప్రభుత్వాలు భూములను ఆ సంస్థకు ఇచ్చింది. కానీ ఈ ప్రభుత్వం అదే ప్రాంతంలో 400 ఎకరాలలో కోట్లాది చదరపు అడుగుల నిర్మాణాలు చేపట్టి కాంక్రీట్ జంగల్‌గా మార్చే ప్రయత్నం చేస్తున్నది. 21 సంవత్సరాల తర్వాత కేసు తేలింది. కానీ, ప్రభుత్వం మాత్రం వెంటనే ఆ భూములను అమ్మి రూ.30వేలకోట్లు- సేకరించాలని ప్రయత్నం చేస్తుంది. రేవంత్ రెడ్డి ఆస్తులు అమ్మడం, అప్పులు తేవడం అనే ఎజెండాను ప్రజలు నిర్ణయిస్తారు. ఇప్పటికే వేల ఎకరాల భూమి మీకు అందుబాటులో ఉన్నప్పుడు 45 వేల ఎకరాలను అమ్ముకునే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

# బడే బాయ్!

మొదటిపేజీ తరువాయి..

కోరు కుంటున్నట్లు నేను నమ్ముతు న్నాను. వారు ముందుగా తదు పరి భాజపా చీఫ్‌ను ఎన్నుకోవాలనుకుంటున్నారు. ఆ సంస్థ నియమాల ప్రకారం మోదీ కూడా రాజకీయాలకు రిటైర్మెంట్ ప్రకటించాలని అనుకుంటున్నారని.. అందుకే ఆయన మోహన్ భాగవత్‌ను కలిసి రిటైర్మెంట్ పత్రాన్ని సమర్పించడానికి వెళ్లి ఉంటారని సంజయ్ రౌత్ అనుమానాలు వ్యక్తం చేశారు. అయితే మోదీ రాజకీయ వారసుడు మహారాష్ట్ర నుంచే వస్తాడని బలంగా నమ్ముతున్నానని కూడా సంజయ్ రౌత్ అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ రిటైర్మెంట్‌పై సంజయ్‌రౌత్ చేసిన వ్యాఖ్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ కొట్టిపడేశారు. మోదీ నాయకత్వంలో తాము ఇంకా చాలా ఏళ్లు పని చేస్తామని అన్నారు. 2029లోనూ ఆయన ప్రధానిగా సేవలందిస్తారని పేర్కొన్నారు. సమర్థవంతమైన నాయకుడు తమను నడిపిస్తున్నప్పుడు వారసుడి కోసం వెతకాల్సిన అవసరం ఏముంటుందని ప్రశ్నించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రధాని మోదీ తొలిసారిగా ఆదివారం నాగ్‌పూర్‌లోని సంఘ్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు డా.కేశవ్ బలిరామ్ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోళ్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం స్మృతిభవన్‌లో ఆరెస్సెస్ పదాధికారులతో భేటీ అయి వారితో గ్రూప్‌ఫొటో దిగారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను దేశ అజరామర సంస్కృతి, ఆధునికీకరణ వటవృక్షంగా అభివర్ణించారు. కాగా దేశ ప్రధానులు ఆర్ఎస్ఎస్ కార్యాలయాన్ని అధికారికంగా సందర్శించడం ఇది రెండోసారి. 2000 సంవత్సరంలో వాజ్‌పేయి మూడోసారి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు దీనిని సందర్శించారు. అయితే అప్పట్లో ఎలాంటి విమర్శలు రాలేదు. కేవలం మోదీ సందర్శించడంతోనే సంజయ్ రౌత్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. బిజెపితో సంజయ్ రౌత్‌కు ముందునుంచి పొసగడం లేదు. ఇదికూఆ గమనించాల్సి ఉంది.

## ఆ భూములతో హెచ్‌సియూకు సంబంధం లేదు

- అవి పక్కాగా ప్రభుత్వ భూములేనని వెల్లడి
- తేల్చి చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

**హైదరాబాద్- నీలగిరివార్త :** హెచ్‌సీయూ భూములపై బీజేపీ నేతల విమర్శలతో తెలంగాణ ప్రభుత్వం వివరణ ఇచ్చింది. అక్కడ ఉన్న 4 వందల ఎకరాల భూమి ప్రభుత్వానిదేనని ప్రాజెక్టులో హెచ్‌సీయూ భూమి లేదని ప్రభుత్వం తెలిపింది. మేమే భూ యజమానులమని కోర్టు ద్వారా నిరూపించుకున్నామని, ప్రైవేట్ సంస్థకు 21 ఏళ్ల కిత్రం కేటాయించిన భూమిని.. న్యాయ పోరాటంతో దక్కించుకున్నామని తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. వేలం, అభివృద్ధి పనులు అక్కడ ఉన్న రాళ్లను దెబ్బతీయవని, అభివృద్ధికి ఇచ్చిన భూమిలో చెరువు లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. 2004లో నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్రైవేటు- సంస్థకు ఈ భూమిని కేటాయించిందని, దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులోని కేసుల్లో చట్టపరంగా గెలవడం ద్వారా తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ భూమిపై యాజమాన్యాన్ని దక్కించుకుందని, ఆ భూమికి సంబంధించి సృష్టించే ఎటువంటి వివాదమైనా కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని తెలంగాణ ప్రభుత్వం తేల్చి చెప్పింది. సర్వేలో ఒక్క అంగుళం భూమి కూడా యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌ది కాదని తేల్చింది. ఈ భూమిలో ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి ప్రణాళికలో ఏ చెరువు లేదని.. కొత్తగా చేపడుతున్న అభివృద్ధి ప్రణాళిక అక్కడ ఉన్న రాళ్ల రూపాలను దెబ్బతీయదని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం చేపడుతున్న ప్రతి ప్రణాళికలో స్థానిక సుస్థిరాభివృద్ధి... పర్యావరణ అవసరాలకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, ప్రస్తుత ప్రాజెక్ట్ ను వ్యతిరేకించే వారంతా కొందరు రాజకీయ నాయకులు, స్థిరాస్తి వ్యాపారుల ప్రయోజనాలకు అనుగుణంగా విద్యార్థులను తప్పుదోవ పట్టిస్తున్నారని ప్రభుత్వం పేర్కొంది.

## ఛత్తీస్‌గఢ్‌లో మరోమారు కాల్పులు

మొదటిపేజీ తరువాయి..

మృతి చెం దింది. మృతి చెందిన మావోయిస్టు వరంగల్‌కు చెందిన రేణుక అలియాస్ చైతి అలియాస్ సరస్వతిగా గుర్తించారు. ఈమె మావోయిస్టు స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలని.. దండకారణ్య స్పెషల్ జోన్‌లో కమిటీ సభ్యురాలిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఆమె తలపై రూ.25లక్షలు ఉన్నట్లు- వెల్లడించారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రాంతంలో భారీగా తుపాకులు, పేలుడు పదార్థాలు, ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆమె ప్రముఖ నక్సలైట్ శాఖమూరి అప్పారవు భార్య రేణుకగా గుర్తించారు.

## హైదరాబాద్‌లో వాన్‌గార్డ్ పెట్టుబడులు

మొదటిపేజీ తరువాయి..

ప్రతిభను ఉపయోగించుకోవడానికి, సాంకేతిక నిపుణులకు ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుందని అన్నారు. ప్రభుత్వం తరఫున తగినంత సహకారం అందిస్తుందని కంపెనీ ప్రతినిధులకు భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వైవిధ్యమైన ప్రతిభతో పాటు, జీవన నాణ్యత, సాంకేతిక నైపుణ్యం, ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణముందని కంపెనీ సీఈవో సలీం రాంజీ అభిప్రాయపడ్డారు. వీటికి తోడుగా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయ సహకారాలతో హైదరాబాద్ను తమకు అనువైన చోటుగా ఎంచుకున్నా మన్నారు. తమ వినియోగదారులకు ప్రపంచస్థాయి సేవలను అందించటంతో పాటు ఏఐ, మొబైల్, క్లౌడ్ -టె-క్నాలజీలో ప్రతిభావంతులైన ఇంజనీర్లను అవకాశాలు కల్పించటం తమకు సంతోషంగా ఉందన్నారు.

## స్థానిక ఎన్నికల్లో బిజెపి గెలవాల్సిందే

మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ, స్థానిక సంస్థలు బలపడాలంటే బీజేపీ గెలవాలనే నినాదంతో బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమవుతుందని తెలిపారు కిషన్ రెడ్డి. కేంద్రం ఇచ్చే నిధులు తప్ప గ్రామ పంచాయితీలకు కాంగ్రెస్,బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఏమాత్రం చేయలేకపోయాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీలు ఇచ్చి నెరవేర్చలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతలెత్తేసిందని ఆయన మండిపడ్డారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మళ్లీ రాకుండా ఈ రెండు పార్టీలపై పోరాటం చేయాలని ఆయన బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బీజేపీ బలపడాలని, రాష్ట్ర సమస్యలపై పోరాడాలని, అధికారంలోకి రావాలని ప్రజలు చూస్తున్నారు అని కిషన్ రెడ్డి అన్నారు.

## దైవదర్శనానికి వచ్చిన మహిళపై దారుణం

మొదటిపేజీ తరువాయి..

స్వామివారికి మొక్కులు తీర్చుకున్నారు. ఇంతలోనే ఆ కుటుంబంలోని ఓ మహిళ బహిర్భూమికి వెళ్లాల్సి వచ్చింది. దీంతో బంధువును వెంట పెట్టుకుని మహిళ బహిర్భూమికి వెళ్లింది. కానీ ఆ కుటుంబం వచ్చినప్పటి నుంచి ఆ ఊరలోని కొందరు వ్యక్తులు మహిళపై కన్నేశారు. అవకాశం కోసం ఎదురు చూశారు. మహిళ బహిర్భూమికి వెళ్తున్న విషయాన్ని గమనించిన సదరు వ్యక్తులు... ఆమె వెంటే వెళ్లారు. ఆపై మహిళతో పాటు వచ్చిన బంధువుపై దాడి చేసి.. మహిళను పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి తీసుకెళ్లారు. ఆమెపై ఎనిమిది మంది యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. మహిళ ఎంత ప్రతిఘటించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అత్యాచారం అనంతరం ఆ కామాంధులు అక్కడి నుంచి పరారయ్యారు. జరిగిన ఘటనపై బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది. మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు ఆరుగురు నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు యువకులు పరారీలో ఉన్నారు. వారి కోసం పోలీసులు విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దీనిపై పోలీసులు స్పందిస్తూ విచారణ కొనసాగుతోందని.. వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. అలాగే బాధితురాలిని చికిత్స నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మహిళపై అత్యాచార ఘటన గ్రామంలో సంచలనంగా మారింది.

## ఉగాది ఊరింపేనా?

మొదటిపేజీ తరువాయి..

ఎన్నికల తర్వాత పూర్తి స్థాయి మంత్రివర్గం ఏర్పాటు అనే మాట వినిపించింది. కానీ పలు రాష్ట్రాల్లో ఎన్నికలు రావడంతో అది కార్యరూపం దాల్చలేదు. అప్పటి నుంచి సీఎం రేవంత్ ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి ఆశావహులు వెయ్యికళ్లతో వెయిట్ చేస్తున్నారు. రోజుకో అప్‌డేట్,లీకుల మీద లీకులు, జాబితా రెడీ అంటూ గాసిప్స్ ఐతే విన్పిస్తున్నాయి కానీ. ప్రమాణ స్వీకార వేదిక ఇప్పటి వరకు అలంకరణకు నోచుకోలేదు.

**సామాజికవర్గాలు ట్విస్ట్?**

మంత్రివర్గ విస్తరణ ఎప్పటికప్పుడు పోస్ట్‌పోన్ అవుతున్నా ఆశావహుల ప్రయత్నాలు మాత్రం ఆగడం లేదు. కొత్త మంత్రుల జాబితా ఫైనల్ అయ్యింది. హైకమాండ్ ప్రకటనే తరువాయి అన్నకున్నటైమ్‌లో సామాజి కవర్గాలు ట్విస్ట్ ఇచ్చాయి.మాదిగ సామాజిక వర్గం ఎమ్మెల్యేలు ఒక్క తాటిపైకి వచ్చి క్యాబినెట్‌లో చోటు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

## సీఎం అనే సోయి లేని రేవంత్

మొదటిపేజీ తరువాయి..

జగదీశ్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ రైతులకు కష్టాలు మొదలయ్యాయని, పంట పొలాల వద్ద అన్నదాతలు కన్నీళ్లు పెడుతున్నారని అన్నారు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసి కూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారని తెలిపారు. కేసీఆర్‌కు ఉరివేస్తానని రేవంత్ రెడ్డి అంటున్నారని.. ప్రజలే రేవంత్‌కు ఉరివేసే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ప్రజలు తిరగబడితే ఎలా కూలియాయో ఒకసారి పక్కదేశాలను చూస్తే తెలుస్తుందని హితవుపలికారు.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త





## భూమి కబ్జాపై స్పందించని అధికారులు మాకు రక్షణ కావాలి





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2 వ వార్డు రామేశ్వర పల్లి గ్రామ శివారులో చిదుగు హేమలతకు సర్వే నంబర్ 85/బి/2 రెండు ఎకరాలు, 85/బి1/2 లో 28 గుంటల భూమి, బుర్ర జ్యోతికి సర్వే నంబర్ 85/బి1/1 ఎకరం భూమి ఉందని, మా ఫ్యామిలీ మెంబర్ కు మొత్తం కలిపి మూడు ఎకరాల 28 గుంటల భూమి ఉందని చిదుగు రమేష్ గౌడ్ తెలిపారు. మా భూమి పక్కన ఉన్న సర్వేనెంబర్ 85 లో నిర్మల సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్స్ సిస్టర్ జీవదాన్ కాన్వెంట్ వారు మా భూమిలో 1 ఎకరం 28 గుంటల భూమినీ కబ్జా చేసుకోని ప్రహరి గోడ నిర్మిస్తున్నారని, అట్టి విషయం పైన ఆర్డీవో , ఎమ్మార్వో ,మున్సిపల్ కార్యాలయంలో టిపిఓకు ఫిర్యాదు చేయడం జరిగిందని టిపిఓ పట్టించుకోవడంలేదని సర్వేర్ కు కట్టి సర్వే చేయించుకోవడం జరిగిందని , ఇంతవరకు సర్వే రిపోర్ట్ కూడా ఇవ్వడం లేదని తెలిపారు. అధికారులు స్పందించడం లేదని జిల్లా కలెక్టర్ కి ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. అయినా కూడా మా భూమిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని పనులు నిలిపివేయాలని కోర్టు నుండి స్టే ఆర్డర్ కాఫీ తీసుకురావడం జరిగిందని, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి మాకు, మా కుటుంబానికి న్యాయం చేయగలరని వేడుకుంటున్నాను అని తెలిపారు.

## బెట్టింగ్ యాప్స్ సిట్ ఏర్పాటు చేస్తూ డిజిపి ఉత్తర్వులు..



**కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త**

ఐదుగురితో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ జితేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని (సిట్) ఏర్పాటు చేసింది.సిట్ ప్రధాన అధికారిగా ఐజీ రమేశ్‌ను నియమించారు. ఇందులో సభ్యులుగా ఎస్పీలు సింధు శర్మ, వెంకటలక్ష్మి, అదనపు ఎస్పీలు చంద్రకాంత్, శంకర్ ఉన్నారు. ఇక బెట్టింగ్ యాప్స్ వ్యవహారంలో ఇప్పటికే పంజాగుట్టతో పాటు సైబరాబాద్, మియాపూర్ పోలీస్ స్టేషన్లలో 25 మంది సెలబ్రిటీలపై కేసులు నమోదయ్యాయి. ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకున్న ప్రభుత్వం ఇప్పుడు సిట్‌ను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. దీనిపై నెలన్నర రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని డీజీపీ జితేందర్.సిట్‌ను ఆదేశించారు.

## ఆఫ్ లైన్‌లో రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు స్వీకరించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క..**

**రాజీవ్ యువ వికాసం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డిప్యూటీ సీఎం**



**కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త**

సోమవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క జిల్లాల కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిఎస్ శాంతి కుమారితో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం క్రింద సర్వర్ పని చేయని పక్షంలో ఆఫ్ లైన్ దరఖాస్తులు స్వీకరించి ఎంపిడిఓ, తహసిల్దార్ కార్యాలయంలో ఆన్ లైన్ దరఖాస్తు నమోదు చేయాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో పాత దరఖాస్తుల స్వీకరణకు చేపట్టిన చర్యలను డిప్యూటీ సీఎం కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారినీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసి అభివృద్ధి రంగా రెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ రవి కుమార్ బవినోద్ కుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**



రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి యూనుస్ నివాసంలో తేనేటి విందులో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి తేనేటి విందును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ముస్లిం కుటుంబాలలో ఆనందాలను వెల్లివిరియాలని సుఖ సంతోషాలతో పండగలను జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, పున్న వెంకటేశ్వర్లు, ఎం ఏ సిరాజ్ ఖాన్ ,దేవేందర్ వేణుధర్ రెడ్డి , పొన్నె బోయిన సైదులు, ఇంతియాజ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 1 నుండి ఉచితంగా ఐదు లక్షల బీమా..

**కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త**

ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల పథకం 70 ఏళ్ళు దాటిన వృద్ధులు కూడా వర్తించనుంది. ఏప్రిల్ నుంచి ఉచితంగా ఈ పథకాన్ని అమలు చేయనుంది కేంద్ర ప్రభుత్వం.

ఆయుష్మాన్ భారత్ వయో వందన స్కీం అమలు కానుంది. దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం ఫ్రీగా రూ.5 లక్షల వరకు ఆరోగ్య భీమా అందించనుంది. ఇందులో ఉచిత చికిత్సతో పాటు సర్జరీలు, మెడిసిన్ అందించనుంది. ఈ పథకం అమలుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య అధికారులు 416 నెట్వర్క్ ఆసుపత్రిలో కు తాజాగా ఆదేశాలు కూడా ఇచ్చారు .

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.5 లక్షల ఆరోగ్య బీమా ఎన్నో ఆసుపత్రులు లింక్ అయి ఉన్నాయి. ప్రభుత్వం నేరుగా ఆస్పత్రులకు బిల్లు చెల్లిస్తుంది. అయితే దీనికి ముందుగా ఆయుష్మాన్ భారత్ యోజనాలలో ఆన్‌లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అప్పుడే ఈ పథకం లబ్ధి పొందుతారు. అయితే ఈ ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా అన్ని చికిత్సలు అందిస్తారు. కానీ కాస్మోటిక్ సర్జరీ, డెంటల్, ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్,




ఒబెసిటీ, మానసిక సమస్యలకు మాత్రం చికిత్స అందించారు. ఈ పథకం ద్వారా ఏడాదికి ఐదు లక్షలు ఆరోగ్య బీమా అందిస్తారు. ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన 2025 నిరుపేదకి కుటుంబాలకు 70 ఏళ్ళు దాటిన సీనియర్ సిటిజన్లో కూడా దీనికి అర్హులు. ఇది వరకు వయస్సు పెద్ద ఉన్నవారికి ఆరోగ్య బీమా ప్రైవేటు రంగాలు అవకాశం ఇచ్చేవి కావు.

**వీళ్ళు మాత్రమే అర్హులు ..**

ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ యోజనలో భారత్ శాశ్వత నివాసితులై ఉన్నవారు మాత్రమే అర్హులు.సీనియర్ సిటిజెన్‌లు 70 ఏళ్లు పైబడిన వారు కూడా అర్హులు, వీళ్ళు కార్డు కలిగి ఉండాలి.ఆదాయం అర్బన్, రూరల్ ఏరియాలకు నిర్దేశిత ఆదాయ పరిమితిని మించి ఉండకూడదు.ఆయుష్మాన్ భారత్ యోజన కార్డు కలిగి ఉంటే ఐదు లక్షల వరకు ఆరోగ్య భీమాను పొందుతారు. ఉచిత చికిత్సలు పొందుతారు. ఉచితంగా మెడిసిన్స్ అందిస్తారు. ఎమర్జెన్సీ ఇతర సర్వీసులు కూడా పొందుతారు. ఇవన్నీ నిరుపేద కుటుంబాలకు వర్తిస్తాయి.

మీరు కూడా ఈ ఆయుష్మాన్ భారత్ యోజన పొందాలంటే అధికారిక వెబ్‌సైటులో దరఖాస్తు చేసుకోవచ్చు. దీనికి మీ రిజిస్టర్ మొబైల్ నెంబర్‌కు ఓటీపీ వస్తుంది. అక్కడ మీ ఆధార్ కార్డు ఇతర వివరాలు నమోదు చేసి వెరిఫికేషన్ చేస్తే ఆధార్ కార్డు పొందుతారు.

## హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై టోల్ ఛార్జీల తగ్గింపు

**నేటి అర్ధరాత్రి నుంచి తగ్గింపు అమల్లోకి**

**వచ్చే ఏడాది మార్చి 31 వరకు తగ్గింపు ధరలు..**

**కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త**

హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ప్రయాణించే వారికి ఇది శుభవార్తే. ఈ మార్గంలో ప్రయాణించే వాహనాలకు టోల్ రుసుములను తగ్గిస్తూ జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) నిర్ణయం తీసుకుంది. నేటి అర్ధరాత్రి నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి (65)పై తెలంగాణలో చౌటుప్పల్ మండలం పంతంగి, కేతేపల్లి మండలం కొర్లపహాడ్, ఏపీలో చిల్లకల్లు (నందిగామ) వద్ద టోల్‌ప్లాజాలు ఉన్నాయి.పంతంగి టోల్ ప్లాజా వద్ద కార్లు, జీపులు, వ్యాన్‌లకు ఒకవైపు రూ. 15, రెండు వైపులా అయితే రూ. 30, తేలిక పాటి వాణిజ్య వాహనాలకు ఒకవైపు రూ. 25, ఇరువైపులా అయితే రూ. 40, బస్సు, ట్రక్కులకు ఒకవైపు ప్రయాణానికి రూ. 50, ఇరువైపులా అయితే రూ. 75 వరకు టోల్ తగ్గించారు. చిల్లకల్లు టోల్ ప్లాజా వద్ద అన్ని వాహనాలకు కలిపి ఒకవైపునకు రూ. 5, ఇరువైపులా అయితే రూ. 10 చొప్పున మాత్రమే టోల్ తగ్గించారు. అలాగే, 24 గంటల్లోపు తిరుగు ప్రయాణం చేస్తే అన్ని రకాల వాహనాలకు టోల్ రుసుములో 25శాతం మినహాయింపు ఉంటుంది. వచ్చే ఏడాది మార్చి 31 వరకు ఈ ధరలు అమల్లో ఉంటాయి.



**తగ్గింపు అనంతరం ఇలా...**

టోల్ తగ్గింపు అనంతరం పంతంగి టోల్ ప్లాజా వద్ద కారు, జీపు, వ్యాన్, లైట్ మోటారు వాహనానికి ఒకవైపు రూ. 80, ఇరువైపులా అయితే రూ. 115 వసూలు చేస్తారు. కొర్లపహాడ్ వద్ద ఒకవైపునకు రూ. 120, ఇరువైపులా అయితే రూ. 180, చిల్లకల్లు ప్లాజా వద్ద ఒకవైపునకు 105, ఇరువైపులా అయితే 155 వసూలు చేస్తారు.

లైట్ కమర్షియల్ వాహనం, లైట్ గూడ్స్ వాహనం, మినీ బస్సుకు పంతంగిలో ఒకవైపునకు రూ. 125, ఇరువైపులా అయితే రూ. 190, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 195, రూ. 295, చిల్లకల్లులో వరుసగా రూ. 165, రూ. 250 చొప్పున వసూలు చేస్తారు.

బస్సు, లేదా ట్రక్కు (2 యాక్సిల్) వాహనాలకు పంతంగిలో ఒకవైపునకు రూ. 265, ఇరువైపులకు రూ. 395, కొర్లపహాడ్‌లో రూ. 410, రూ. 615, చిల్లకల్లు టోల్‌ప్లాజాలో రూ. 350, రూ. 520 వసూలు చేస్తారు.

వాణిజ్య రవాణా వాహనాల(3 యాక్సిల్)కు పంతంగిలో ఒకవైపునకు రూ. 290, ఇరువైపులా అయితే రూ. 435, కొర్లపహాడ్‌లో వరుసగా రూ. 450, రూ. 675, చిల్లకల్లులో రూ. 380, రూ. 570 వసూలు చేస్తారు.

## చత్తీస్ గడ్ ఎన్ కౌంటర్‌లో మహిళా మావోయిస్టు నాయకురాలి మృతి

**కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త**

చత్తీస్ గడ్ లో సోమవారంఉదయం జరిగిన ఎన్ కౌంటర్ లో మావోయిస్టు పార్టీ ముఖ్య నాయకురాలు మరణించారు. ఎన్ కౌంటర్ మృతురాలి గుర్తింపు ఎస్పీ గౌరవ్ రాయ్ వెల్లడించారు దంతేవాడ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్ లో మృతి చెందిన మహిళా మావోయిస్టు గుర్తింపు .దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తించారు .చైతుది వరంగల్ జిల్లా కడవెండి గ్రామం ఆమె 35 ఏళ్ల క్రితం పార్టీలో వెళ్లారు. మృతురాలి స్వస్థలం వరంగల్ జిల్లా కడ వెండి నివాసి ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు రేణుక అలియాస్ చైతు అలియాస్ సరస్వతిగా గుర్తింపు.%బాదీ% చదివిన తిరుపతిలో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ, అటు మహిళా సంఘంలో పనిచేస్తూ అప్పటి,ఇప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అలిపిరి దాడి అనంతరం రేణుకపై చైతు మావోయిస్టు పార్టీలోకి పూర్తిస్థాయి కార్యకర్తగా వెళ్లినట్టు తదనంతరం ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డిని వివాహం చేసుకుంది.ఎర్రం రెడ్డి సంతోష్ రెడ్డి ఎన్కౌంటర్ తర్వాత మావోయిస్టు నేత శాఖమూరి అప్పారావు సహచరీ నీ గా కొనసాగుతూ విప్లవోద్యమంలో స్పెషల్ జోనల్ కమిటీ నంబర్ గా ప్రస్తుతం కొనసాగుతున్నట్లు తెలుస్తుంది.35 ఏళ్ల క్రితం




పార్టీలో వెళ్లిన రేణుక తండ్రి సోమయ్య ఉపాధ్యాయుడిగా పనిచేసే పదవి విరమణ చేశారు తనకు ఇద్దరు సోదరులు ఉన్నారు ఒక సోదరుడు గుమ్మడి వెల్లి రాజశేఖర్ న్యాయవాదిగా పనిచేస్తూ ఒక స్వచ్ఛంద సంస్థకు లీగల్ అడ్వైజర్‌గా కొనసాగుతున్నట్టు సమాచారం. మరొక సోదరుడు గుమ్మడవెల్లి వెంకట కిషన్ ప్రసాద్ఏపూసండి ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో బిబిసి(తెలుగు)లో జర్నలిస్టుగా పనిచేస్తున్నట్టు సమా చారం.



గతంలో ఇతను కూడా మావోయిస్టు అగ్రనేతగా పని చేసె అనారోగ్య కారణాల వల్ల ప్రభుత్వానికి లొంగిపోయి లొంగిపోయినట్లు తెలిసింది కడవెండి గ్రామం అంటేనే రజాకార్లకు సైతం గుండెల్లో వణుకు పుట్టించిన గ్రామం విప్లవాల ఖల్లాగా పేరుంది. రేణుక మరణంతో కడవెండి గ్రామం లో విషాద ఛాయలు నెలకొన్నాయి. కడవండి గ్రామం నుంచి రేణుక తల్లిదండ్రులు ప్రస్తుతం హైదరాబాదులోని నాగారంలో ఉంటున్నట్టు సమా చారం తన మృతదేహాన్ని తీసుకురావడానికి వాళ్ల కుటుంబ సభ్యులతో కలిసి చతిస్గడ్ వెళ్తున్నట్టు తెలి సింది. వీళ్ళ కుటుంబం ఆదర్శ బావాలు గల కుటుంబంగా పేరుంది మీరు మేనమామ సైతం రవి అజ్ఞాతంలోఉన్నట్టు తెలుస్తుంది.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ నీలగిరి వార్త**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణ పరిధిలోని ఈద్గా మైదానం వద్ద ముస్లిం మైనార్టీ సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి,ముస్లిం మైనార్టీ సోదరులకు రంజాన్ పర్వదినం శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్ మాసంలో చిన్నపిల్లల నుంచి మొదలుకొని వృద్ధుల వరకు కఠోర నియమాలతో ఉపవాస దీక్షలు చేయడం గొప్ప విషయమన్నారు.రంజాన్ మాసం మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు.ఆ అల్లా ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ముస్లిం మైనార్టీలు తన జీవితాన్ని సౌధాన్ని సత్యం, న్యాయం, ధర్మం అనే పునాదుల మీద నిర్మింప చేసుకునేందుకు ఉపయోగపడే సాదరమే ఉపవాస వ్రతమని ఎమ్మెల్యే అన్నారు.మత సామ్రాస్యతను పెంపొందించే పండుగ రంజాన్ అని, మైనార్టీ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.



రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు అందరూ అద్భుతంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మున్సిపల్ మాజీ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల్ల వెంకటయ్య గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ మహమ్మద్ రహత్ అలీ, పిఎసిఎస్ చైర్మన్లు డాక్టర్ వేణుధర్ రెడ్డి,శ్రీశైలం యాదవ్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్, ఈద్గా కమిటీ అధ్యక్షులు సయ్యద్ అజీమొద్దీన్, కార్యదర్శి ఇలియాజ్ పటేల్, రహత్ అలీ, ఉపాధ్యక్షులు ఖదీర్, యండి సబీర్, ఎలియజ్ బాబా, ఎస్.కె బురాణోద్దీన్, ఇమ్రాన్ మాజీ ఎంపీపీలు జాని యాదవ్, ఏడ్పుల గోవింద్ యాదవ్,బిక్కు నాయక్,సీనియర్ నాయకులు తిపర్తి రూక్మా రెడ్డి, హన్మంతు వెంకటేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,మాజీ కౌన్సిలర్లు భూదేవి సైదులు, రైస్, తౌఫీక్,యూత్ కాంగ్రెస్ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్





నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి :మార్చ్ 31:
రంజాన్ సందర్భంగా గోదావరిఖనిలో శారదా నగర్, రామగుండం, ఎన్ టి పి సి, ఫోరిక్లయిన్ ఈద్గాల వద్ద వేరు వేరుగా నిర్వహించిన వేడుకల్లో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేసి వారు మాట్లాడుతూ, రంజాన్ పవిత్రత, త్యాగం, శాంతి, సమానత్వానికి ప్రతీక అని తెలిపారు. మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతో దోహదపడతాయని అన్నారు. అన్ని మతాల ప్రజలు స్నేహభావంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు.రామగుండం నియోజకవర్గం లో ఉన్న ఈద్గాలు కాబ్రస్థాన్ నుల అభివృద్ధికి 4 కోట్ల రూపాయలు, షాదీ ఖానా కు 2కోట్ల రూపాయలు విడుదల చేయించడం జరిగిందని అన్నారు.. రాజీవ్ యువ వికాస పథకం కు అర్హులైన ప్రతి ఒక్కరు అప్లికేషన్ చేసుకోవాలని కోరారు. రామగుండం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ముస్లిం పెద్దలు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములను అమ్ముకోవడానికే విద్యాశాఖను తన వద్ద పెట్టుకున్న సీఎం

### బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు విమర్శలు



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మడానికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వద్ద విద్యాశాఖ ను పెట్టుకున్నారా అని బిఆర్ఎస్ వేములవాడ నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు ఈర్లపల్లి రాజు అన్నారు. సెంట్రల్ యూనివర్సిటీకి సంబందించిన 400 ఎకరాల భూములను వేలం ద్వారా అమ్మే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. హెస్సియు విద్యార్థులపై విచక్షణ రహితంగా పోలీసు జరిపిన లాటీ చార్జిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి విద్యార్థులు అంటే భయమని ఉగాది పండుగ రోజున విద్యార్థులను అరెస్టు చేయడం అరాచకం అన్నారు. ఉగాది పండుగ రోజున విద్యార్థులపై పోలీసులు దాడి చేయడం కాంగ్రెస్ పార్టీ విద్యార్థులకు ఇచ్చిన గిఫ్ట్ అని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తును బలి తీసుకొని 400 ఎకరాలు అమ్మేందుకు ప్రభుత్వం సిద్ధమైందని అన్నారు విద్యార్థుల గలాన్ని అణిచివేయడం ప్రజాస్వామ్యానికి వెన్నుపోటుగా పేర్కొన్నారు ప్రశ్నించే గొంతులను అణగదొక్కడమే కాంగ్రెస్ విధానమా అని ఆయన ప్రశ్నించారు యూనివర్సిటీల భూముల అమ్మకాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు.

# బోనం ఎత్తుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్



నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గంలోని నాగిరెడ్డి పెట్ మండలం గోపాల్పేట్ టౌన్ నందు అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ నల్ల పోచమ్మ దేవి బోనాలు. బోనం ఎత్తుకుని అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మదన్ మోహన్ . ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాల్లని ఎమ్మెల్యే మదన్ మోహన్ అమ్మవారిని కోరుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకూడదని భావించి హై మాక్స్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని అన్నారు.

# దేవునిపల్లి స్మశానవాటికను సందర్శించి స్మశానవాటికలను చూడడం జరిగింది: మొగుళ్లపల్లి భూమేష్ గుప్త

నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-



కామారెడ్డి పట్టణ ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవునిపల్లి స్మశానవాటిక ను సందర్శించి తరువాత మన కామారెడ్డి లోని (2) స్మశానవాటికలను చూడడం జరిగింది.కొంత పనులు జరిగి మిగతా పనులు ఆగిపోయాయి కనుక రెండు స్మశాన వాటికలు మొత్తం పనులు పూర్తి అయ్యే విధంగా ప్రభుత్వాన్ని కోరుతామని అది ఆలస్యం అయినచో మన పట్టణ ఆర్య వైశ్య సంఘం తరుపున మనకు కావాల్సిన కనీస అవసరాలకు వసతులు మన ఆర్య వైశ్య కుటుంభ సభ్యులఅందరం సంకల్పిస్తే కల్పించుకుందామని మన పట్టణ ఆర్యవైశ్య సంఘం యొక్క ముఖ్య ఉద్దేశం అని స్మశానం అంటే కాల్చే ,పూడ్చే స్థలం మాత్రమే కాదు పుట్టిన వాడు గిట్టక తప్పదని చెప్పే గొప్ప ప్రదేశం అనిఆత్మీయులను కోల్పోయి ఆర్ద్రత నిండిన హృదయాలకు సౌకర్యాలను కల్పించి మానవతను చాటుకుందాం. సంతోషంలో తోడుండే వారి కన్నా దుఃఖంలో వెన్నంటి ఉండే వారే మిన్నస్మశాన వాటిక అభివృద్ధికి చేయి చేయి కలుపుదాం అని సామాజిక బాధ్యతలో ఆర్యవైశ్యులు ముందుంటారని నిరూపిద్దాం మొగుళ్లపల్లి భూమేష్ గుప్తా ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణ నూతన కార్యవర్గ సభ్యులు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మొగులపల్లి భూమేష్ గుప్తా మాట్లాడుతూ కామారెడ్డి పట్టణ ప్రజలు తమ పైన ఉంచిన నమ్మకాన్ని తమకు ఇచ్చిన అవకాశం కోసం నిరంతరం కృషి చేస్తామని ఎప్పుడు ఎవరికీ ఏ ఆపద వచ్చినా తాను ముందు ఉంటానని కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం అధ్యక్షులు మొగుళ్లపల్లి భూమేష్ గుప్తా తెలియజేయడం జరిగింది.

# రాజీవ్ యువ వికాస పథకంపై జిల్లా కలెక్టర్లతో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్

### ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 31:
రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ,రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ,ఇతర వెనకబడిన తరగతుల యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు.అర్హులైన వారు నిర్ణీత గడువు లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు.రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు.ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు.పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులందరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ,రాజీవ్ యు వికాసం పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.ఇప్పటికే ఆయా శాఖల ద్వారా పలు మార్లు పత్రిక ప్రకటనలు ఇచ్చామ న్నారు.గ్రామీణ స్థాయిలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఎక్కువమంది దరఖాస్తులు చేసుకునే విధంగా యువతను ప్రోత్సహించే విధంగా అధికారులను ఆదేశించామన్నారు.జిల్లాలో రాజీవ్ యువ వికాసం పథకానికి ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను అధికారులకు తెలిపారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ నగేష్ ఎల్డిఎం నరసింహమూర్తి,జడ్పి సీఈఓ ఎల్లయ్య,డి ఆర్ డి ఓ. పి.డి.శ్రీనివాసరావు,సంబంధి త మున్సిపల్ కమిషనర్ ఇతర అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకానికి హవేలీ ఘనపూర్ మండలంలో మీసేవ కేంద్రంలో పరిశీలించిన జిల్లా కలెక్టర్

### 68 దరఖాస్తులు స్వీకరించడ%శీ% జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మార్చి 31:



మెదక్ జిల్లాలో యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తూ ఆర్థికసాయం అందించడానికి ప్రభుత్వం చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం జిల్లాలో సమర్థవంతంగా అమలు చేసే దిశగా ముందుకు పోతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.సోమవారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని మీసేవ సెంటర్లో రాజీవ్ యువ వికాసం పోర్టల్ ను పరిశీలించి న జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు.స్వయంగా దరఖాస్తులు ఆన్లైన్లో నమోదు చేసుకునే విధానాన్ని నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బీసీ,ఎస్సీ,ఎస్టీ, మైనారిటీలు యువతి, యువకులకు స్వయం ఉపాధి అవ కాశాలు కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.ఈ పథకానికి సంబంధించి ఇప్పటివరకు హవేలీ ఘనపూర్ మండలంలో 68 దరఖాస్తు స్వీకరించడం జరిగిందని ఈ పథకం ద్వారా స్వయం ఉపాధి కింద సొంత వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం రాయితీ అందించనుందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించి వ్యాపారాల్లో రాణించేందుకు రాయితీని పొందవచ్చుని తెలిపారు.రాజీవ్ యువ వికాస పథకంలో సుమారు 75 రకాల యూనిట్ల ఏర్పాట్లుకు పథకాన్ని సద్వినియోగం చేసుకోవచ్చుని తెలిపారు. జిల్లా స్థాయిలో నోడల్ అధికారిగా డిఆర్డీవో ఉంటారని తెలిపారు.
రాజీవ్ యువ వికాసం పథకానికి అర్హులైన యువతి యువకులు వెబ్సైట్ అధికారిక ఆన్లైన్ దరఖాస్తు చేయాలని, ప్రింట్ తీసిన దరఖాస్తును ఎంపిడిఓ,మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్ కు అందచేయాలని తెలిపారు.
జిల్లాకు చెంది దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారై,పరిమిత ఆదాయ వనరుల గల బీసీ, ఎస్టీ,ఎస్సీ,మైనారిటీ యువత రేషన్,పాన్ కార్డు ఫోన్ నెంబర్,ఫోటో,ఆధార్ కార్డ్, కుల, ఆదాయ, ధ్రువీ కరణ పత్రాలను దరఖాస్తులో నమోదు చేయాలన్నారు. దరఖాస్తులు స్వీకరణకు ఆఖరు తేదీ 5.04.2025 వరకు ఉందని అన్నారు. కలెక్టర్ మీసేవ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్లో బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంలో బీసీ సంఘాలు ఏకతాటిపై రాకుండా బీసీలను చీల్చే ప్రయత్నం కుట్రలను తిప్పికొట్టాలని విజ్ఞప్తి

### పోలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం

### కుల వృత్తులు కనుమరుగై ఉపాధి కరువై చితికి పోతున్న బీసీల బ్రతుకుల బాగుకై ఆర్థిక కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి....

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
బీసీలకు స్థానిక సంస్థలలో విద్య ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదం పొందిన బీసీ బిల్లును పార్లమెంట్ ఆమోదం కొరకు పంపడం జరిగిందని,అట్టి బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందకుండా కొన్ని దుష్ట శక్తులు అడ్డుకట్ట వేయుటకు దుర్మార్గమైన ఆలోచనతో పలు ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నట్లుగా తెలుస్తుందని అంతే కాకుండా రాష్ట్రంలోని బీసీ సంఘాలు మేధావి వర్గాలు సామాజిక వేత్తలు ఏకతాటిపై రాకుండా బీసీలలో చిచ్చు పెట్టి వారినీ చీల్చే ప్రయత్నం చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని నరేందర్ అన్నారు పార్లమెంటులో బీసీ స్థానిక సంస్థల రిజర్వేషన్ బిల్లును ఆమోధింపజేసి షెడ్యూల్ 9 లో చేర్చాలని ,చట్ట సభల్లో బీసీ రిజర్వేషన్ బిల్లు కు ఆమోదంతో పాటుగా బీసీ జనాభ ప్రాతిపదికన బడ్జెట్లో నిధుల కేటాయింపు చట్ట సభల్లో బీసీ జనాభ ప్రకారంగా రిజర్వేషన్లు,దేశవ్యాప్తంగా కులగణన, కేంద్రంలో బీసీ సంక్షేమం కొరకు ప్రత్యేక మంత్రిత్వ శాఖనే కాకుండా సంపూర్ణంగా చట్టబద్ధంగా బీసీ హక్కుల సాధనకై బీసీ సంఘాలు, మేధావి వర్గాలు, సామాజిక వేత్తలు ఏకతాటిపై ఉండి సమిష్టిగా ఐక్యతతో రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలతో పోరాడి సాధించుకోవాలని నరేందర్ అన్నారు స్వాతంత్ర్యం సిద్ధించి 77 సం..పూర్తి కావస్తున్న రాష్ట్ర జనాభలో 56 శాతం ఉన్న బీసీ.వర్గాలకు దేశ సంపద ఫలాలు అందడం లేదని నరేందర్ అన్నారు.బీసీ విద్యార్థులకు యువకులకు మహిళలకు సరియైన సంక్షేమ పథకాలు అందక,బీసీ కులాలు సంక్షోబాన్ని ఎదుర్కొంటున్నాయని, గతంలో బీసీ కులాలు కుల చేతి వృత్తులు చేసుకుంటూ దర్జాగా బ్రతికే వారని, నేడు బీసీల కుల చేతి వృత్తులు కనుమరుగై బ్రతుకే బరువై వారి బ్రతుకులు చితికి పోతున్నం దున వారికి ఆర్థిక కార్పొరే షన్లు ఏర్పాటు చేసి వాటికి తగినన్ని నిధులు కేటాయిం చాలని నరేందర్ ప్రభు త్వాన్ని కోరారు...



గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు జనాభ ప్రకారంగా బడ్జెట్లో నిధులు కేటాయిస్తామని రాజకీయం గా విద్యా ఉద్యోగ పరంగా రిజర్వేషన్లు కల్పిస్తామని ఆర్థికంగా ఉపాధి పరంగా సంక్షేమ పథకాలను చేపట్టుతామని పలు వాగ్దానాలు చేశారని ఒక్క మాటలో చెప్పాలంటే బీసీలు మీరెంతో మీకంత వాటా అని అన్నారని బీసీలము మేమెంతో మాకంత వాటా కావాలని పొలాస నరేందర్ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను కోరారు.

# రంజాన్ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ ఆలికి శుభాకాంక్షలు

### కాంగ్రెస్ అధ్యక్షుడు కైలాసు శ్రీనివాసరావు



నీలగిరి వార్త జిల్లా ప్రతినిధి సుందర్:-
కామారెడ్డిలో రంజాన్ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కరాంగుల అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్ ,కన్నయ్య గంప కృష్ణ . వలిపి శెట్టి భాస్కర్.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

### ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఆదేశానుసారం



ఎల్లారెడ్డి నియోజకవర్గం శాసనసభ్యులు మదన్మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండల కాళోజి వాడి గ్రామంలో ఇటుకల నారాయణ కి సీఎంఆర్ఎఫ్ 33000 రూపాయల చెక్కులు సోమవారం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు గైని శివాజీ, జగ్గ నరసయ్య, డైరెక్టర్ హనుమాన్లు, వెంకట్ రెడ్డి, రవి, పార్శ రవి, ప్రశాంత్, రాజయ్య, స్వామి, లింగం తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-
కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మండలం వెంకటాపూర్ పెద్ద చెరువులో మునిగి నలుగురు చనిపోయిన విషయం తెలుసుకున్న శాసనసభ్యులు మదన్ మోహన్ రాత్రి బాధితకుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు చనిపోవడం చాలా బాధాకరం. కుటుంబ సభ్యులతో మాట్లాడి సంఘటన వివరాలు తెలుసుకున్నారు. ఇలాంటి సంఘటనలో పునరువృతం కాకుండా చెరువుల గుంటలు ఉన్నచోట హెచ్చరిక బోర్డులో ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగింది.

# వేములవాడ పట్టణంలో ఘనంగా రంజాన్ వేడుకలు

### రంజాన్ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సోమవారం రంజాన్ పర్వదిన వేడుకలను ముస్లింలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. పట్టణంలోని రెండో బైపాస్ రోడ్ లో ఈద్గాలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మొహమ్మదియా మసీద్ ఇమామ్ మౌలానా సద్దాం రంజాన్ సందేశాన్ని జనులకు వినిపించి అందులోని మంచి విషయాలకు వెల్లడించారు. ప్రతివ్యక్తి దానగుణం కలిగి ఉండాలని తనకు ఉన్నదాంట్లో దానం చేయడమే గొప్పలక్ష్యంగా భగవంతుడు పేర్కొన్నారని గుర్తుచేశారు. ప్రతిఒక్కరూ మహ్మద్ ప్రవక్త చూసిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. సందేశం అనంతరం జామే మసీద్ ఇమామ్ ఖుద్బా చదివి వినిపించారు. ఈద్-ఉల్-ఫితర్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరినొకరు ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం ఈద్గా లో ఉన్న ఖబరస్తాన్లోని తమ పితురుల సమాధుల వద్దకు వెళ్లి నివాళి అర్పించారు.

**రంజాన్ వేడుకల్లో పాల్గొని ఈద్ శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ...**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఈద్గా వద్దకు చేరుకొని ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముస్లింలు నెలరోజుల పాటు ఉపవాసదీక్షలు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. స్నేహం, కరుణ, క్షమ, క్రమశిక్షణ, దయాగుణాలకు ప్రతీకగా నిలిచే రంజాన్ పర్వదినం మానవాళిని ఆదర్శంతంగా తీర్చిదిద్దబడుతోందని అన్నారు. ఆ భగవంతుడి ఆశీస్సులతో ప్రజలందరు సంతోషకంగా గడపాలని ఆకాంక్షించారు. ఇదిలావుంటే ముస్లిం సోదరులు పెద్దఎత్తున ఎమ్మెల్యే కు ఆత్మీయంగా పలుకరించి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

**ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపిన వివిధ పార్టీల రాజకీయ నాయకులు**

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల నాయకులు ఈద్గా వద్దకు చేరుకొన్న నాయకులకు ప్రజాప్రతినిధులు ముస్లిం సోదరులకు అలై బలై చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరుల పవిత్ర పండగ ఈద్-ఉల్-ఫితర్ సందర్భంగా ఈద్గా వేడుకల వద్ద ఏర్పాట్లు భేషుగ్గా ఉన్నాయని పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అక్రం అలీ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ కమిషనర్ అన్వేష్,సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించిన ఏఎస్పి శేషాద్రిని రెడ్డి పట్టణ సీఐ వీరప్రసాద్, సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ అక్రం, సెక్రటరీ షాహిద్ పాషా, మత పెద్దలు షేఖ్ ఇమామ్, నవాబ్ ఖాన్, సర్వర్ పాష, బషీర్ భాయ్, అబ్దుల్ రజాక్ అంజత్ పాషా, బాబున్, పీర్ మహమ్మద్, అహ్మద్ పాషా,అజ్మత్ అలీ, ఇంతియాజ్, సాబీర్ లతోపాటు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవ వేడుకలు



శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపన్ పల్లి గ్రామం లో గల శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా జరిగిన ఉగాది ఉత్సవ వేడుకలలో కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ . ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ఉగాది పర్వదినం ను పురస్కరించుకుని శ్రీ రంగనాథ స్వామి దేవాలయంలో ఉగాది ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగినాయి అని, నిర్వాహకులను ప్రత్యేకంగా అభినదిస్తున్నాను అని, ఉగాది పర్వదినంన ప్రజలు అందరూ సుఖ శాంతుల తో గడపాలని ఆకాంక్షించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ సమస్త ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, కార్పొరేటర్లకు, నాయకులకు, కార్యకర్తలకు, పాత్రికేయ మిత్రులకు, శ్రేయభిలాషులకు, అభిమానులకు ఉగాది పర్వదినం శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని , అదేవిధంగా షడ్రుచుల సమ్మేళనం సంబరాల సూర్యోదయం భవితల పంచాంగ శ్రవణం వసంత కోయిల గానంతోపాటు వచ్చేదే తెలుగు వారి పండగ ఉగాది. ఈ నూతన తెలుగు సంవత్సరంలో మీ యొక్క జీవితం కొత్త ఆశలు ,ఆశయాలు ,ఆలోచనలతో నవ వసంతం ఆనందమయం కావాలని ఆశిస్తూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి, తెలుగు ప్రజలందరికి శ్రీ విశ్వావసు సంవత్సర 2025-26 తెలుగు నూతన సంవత్సర ఉగాది పర్వదిన శుభాకాంక్షలు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ గణేష్ ముదిరాజ్, నాయకులు మంత్రిప్రగడ సత్యనారాయణ, మరబోయిన రాజు యాదవ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, అనిల్, శ్రీశైలం, శశాంక్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రంజాన్ వేడుకలు పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి



హయత్ నగర్ నీలగిరి వార్త (మార్చి 31):

ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధి హయత్ నగర్ డివిజన్ కేంద్రం లో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు హయత్ నగర్ బక్షి మజీద్ లో సోమవారం నిర్వహించిన ప్రత్యేక ప్రార్థన లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్ రెడ్డి, ఈ కార్యక్రమం లో హయత్ నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి, డివిజన్ అధ్యకులు చెన్నగౌని శ్రీదర్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ మహిళ అధ్యక్షురాలు శివగౌని అంజలి గౌడ్, భారాస డివిజన్ మైనారిటీ అధ్యక్షులు రఫీక్, సీనియర్ నాయకులు భాస్కర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్‌లో ఘనంగా రంజాన్ వేడుకలు పాల్గొన్న కొలన్ హనుమంత్ రెడ్డి



కూకట్ పల్లి మార్చి 31 నీలగిరి వార్త

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో రంజాన్ పండుగ సందర్భంగా నిజాంపేట్ ఈద్గా వేడుకలలో చైర్మన్ సయ్యద్ సలీమ్, అధ్యక్షులు ఖాన్, ఉపాధ్యక్షులు ఎండీ అంజద్ ఆహ్వానం మేరకు ప్రత్యేక పార్థనలో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి గారు, కోలన్ జీవన్ రెడ్డి మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి షబ్బీర్ అలీకి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ నాయకులు





కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి లో రంజాన్ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ని కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పండ్ల రాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కారంగుల అశోక్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడుగుల శ్రీనివాస్. మాజీ కౌన్సిలర్ కన్నయ్య, గంప కృష్ణ, వలిపి శెట్టి భాస్కర్ తదితరులు తెలియజేశారు.

# పవిత్ర ఆరాధనలకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్

- ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి






తాండూరు /నీలగిరి ప్రతినిధి :

పవిత్ర ఆరాధనలకు, దాతృత్వానికి ప్రతీక రంజాన్ పండుగ అని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి , తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అన్నారు. రంజాన్ పర్వదినం వేడుకలు సోమవారం తాండూరు పట్టణంలోని ఖాంజపూర్ గుట్ట సమీపంలో గల ఆఇలేహదిస్ ఈద్గా, చేనిగెస్ పూర్ ఈద్ గాలో మైనార్టీ సోదరులతో ఘనంగా రంజాన్ వేడుకలు నిర్వ హించారు. ఈ వేడుకల్లో ప్రభుత్వ చీఫ్ విప్ మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి లు పాల్గొని, ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉదయం నుంచే ఈద్గా మైదానాలు భక్తులతో కిక్కిరిపోయాయి. పోలీసులు ప్రార్థనలు జరిగే ఈద్గాల వద్ద బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రంజాన్ మాసం చాలా ప్రత్యేకమైనదని వారు అన్నారు. ప్రవక్త, సాల్లేలాహు అలైహి వసల్లం చూపిన మార్గంలో నడవాలన్నారు. రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ప్రతి మైనార్టీ భక్తి శ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకున్నారు. ముస్లిం సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటదని అన్నారు. ప్రతి ఒక్కరికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో డీసీసీబీ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, డా.సంపత్ కూమార్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రాహుఫ్, మాజీ జెడ్పీటీసీ ధార సింగ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, ఏ బ్లాక్ ప్రెసిడెంట్ లొంక నర్సింహులు,
నాయకులు పట్లోళ్ళ నర్సింహులు, కర్ణం పురుషోత్తంరావ్ , తదితరులు పాల్గొన్నారు.

# హలో బీసీ.. ఛలో ఢిల్లీ...



## ఢిల్లీ బయలుదేరిన కామారెడ్డి బీసీ సంఘం నాయకులు.

కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని, తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు 42 శాతం పెంచుతూ అసెంబ్లీలో చేసిన చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తక్షణమే ఈ పార్లమెంట్ సమావేశంలో ప్రవేశపెట్టి బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఏప్రిల్ రెండున ఢిల్లీలో బీసిల పోరు గర్జన సభను నిర్వహిస్తున్నామని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నీల నాగరాజు,బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సాప శివ రాములు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిజర్వేషన్లు ఎవరికి ఇచ్చే బిక్ష కాదని,ఇది బీసీల సామాజిక హక్కు అని,బిసి రిజర్వేషన్లను ఖచ్చితంగా 42 శాతం ఇవ్వాల్సిందేనని న్యూఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా కార్యక్రమానికి బయలుదేరుతున్నామని అన్నారు. దేశ వ్యాప్తంగా జరిగే జాతి జనగణంలో సమగ్ర కులగణన చేపట్టాలని,మహిళా బిల్లులో బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించాలన్నారు.
బీజేపికి బీసీలపై చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన బీసీల చట్టాన్ని పార్లమెంట్ లో ఆమోదింపచేసి తమిళనాడు తరహాలో 9వ షెడ్యూల్ చేర్చి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వనం గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఉప్పునూతుల నాగరాజ్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు మార్కంటి భూమన్న, జిల్లా ఉపాధ్యక్షులు మోహణాచారి,సీహెచ్ రాజయ్య, లింగమాచారి, రవి,అంబెడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి మల్లన్న,విఠల్,వడ్డెర సంఘం అధ్యక్షులు ఎల్లన్న, దయాకర్, బిచ్కుంద మండల అధ్యక్షుడు మొగులయ్య, కామారెడ్డి జిల్లా బీసీ సంఘం నాయకులు, బాన్సువాడ, ఎల్లారెడ్డి నియోజకవర్గాల బీసీ నాయకులు,వివిధ మండలాల బిసి సంఘ నాయకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో ఘనంగా రంజాన్ ఉత్సవాలు

- ధర్మాన్ని, దయా గుణాన్ని నేర్పించేది రంజాన్ పండుగ
- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ..



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ముస్లిం సోదరులకు ధర్మము, దయాగుణం, క్రమశిక్షణ రంజాన్ ఉపవాస దీక్షలో అలవడుతుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. రంజాన్ ఉత్సవాలలో భాగంగా సోమవారం కామారెడ్డి కోర్టు రోడ్డు వద్ద గల ఈద్గా వద్ద ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. షాహి ఈద్గా వద్ద రంజాన్ (ఈద్-ఉల్-ఫితర్) పర్వదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు (నమాజ్) లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ముస్లింల పర్వదినం రంజాన్ ప్రపంచవ్యాప్తంగా రంజాన్ సంబరాలను పేదలు, ధనవంతులు అన్న సంబంధం లేకుండా అందరూ కలిసి కొత్త బట్టలు ధరించి విందులు చేసుకుంటారు.
దేశంలోని ప్రముఖ మసీదుల్లో ప్రార్థనలు చేసుకొని ఉపవాసాలు ముగిస్తున్న ముస్లింలు భక్తిప్రపత్తులతో పండగ జరుపుకుంటారని తెలిపారు. ప్రతి పండుగ వెనుకా పరమార్థం ఉంటుంది. చెడుపై మంచి సాధించిన విజయాలను గుర్తుచేసుకోవడం, చరిత్ర గతి మార్చిన వీరులను స్మరించుకోవడం పర్వదినాల్లో సర్వసామాన్య అంశం. వీటితో పాటు మనిషికి క్రమశిక్షణ నేర్పి, ధర్మాన్ని, దయాగుణాన్ని ప్రబోధించే పండగలో రంజాన్ పండుగ ఒకటి అని అన్నారు. ముస్లింలకు అతి పెద్ద పండగ ఇది. ఇస్లాం ధర్మానికి మూలమైన ఖురాన్ రంజాన్ నెలలో అవతరించింది. ఈ పండుగ వెనక మానసిక, శారీరక వికాసం వంటి మరెన్నో విశేషాలు కూడా ఉన్నాయి. నెలవంక దర్శనంతో మొదలై, మళ్లీ నెలవంక దర్శనంతోనే ముగిసే ఈ పర్వదినం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయురారోగ్యాలతో అందరు కలిసిమెలిసి ఉండాలని అల్లాతో కోరుకున్నానన్నారు.
మన సమాజంలో సామరస్యం, కరుణ యొక్క స్ఫూర్తిని పెంపొందించాలని కోరుకుంటున్నాను. ప్రతి ఒక్కరు అద్భుతమైన ఆరోగ్యం, శ్రేయస్సు కోసం నేను ప్రార్థిస్తున్నాను అన్నారు. నా తరపు నుండి అందరికీ ఈద్ ముబారక్ తెలిపారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్, ఎస్పీ రాజేష్ చంద్ర, కామారెడ్డి ఏఎస్పి చైతన్య రెడ్డి, ఆర్డిఓ వీణ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్, మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, తాసిల్దార్ జనార్ధన్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు లద్దూరి కృష్ణ యాదవ్ ముస్లిం సోదరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు షబ్బీర్ అలీనీ కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రహరి గోడ నిర్మిస్తున్నారని గ్రామస్తుల ఆగ్రహం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 2వ వార్డు రామేశ్వరపల్లి గ్రామ శివారు సర్వేనెంబర్ 85లో నిర్మల సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్స్ సిస్టర్ జీవధాన్ కాన్వెంట్ వారు నిర్మిస్తున్న భూమిలో ప్రహరీ గోడ విషయంలో రామేశ్వరపల్లి గ్రామానికి చెందిన రైతులు,రామేశ్వర పల్లి తాండ రైతులు పంట పొలాలకు వెళ్లే దారిలో ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని అడ్డుకున్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా 15 పిట్ల రోడ్డు ఉందని, మేము పంట పొలాలకు వెళ్లాలంటే ప్రహరీ గోడ నిర్మించి మా పంట పొలాల వద్దకు వెళ్ళనివ్వకుండా ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని రామేశ్వరపల్లి తండా ప్రజలు, రామేశ్వర్ పల్లి గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. పంట పొలాలకు రైతులు వెళ్లే రోడ్డుపైన ప్రహరి గోడ నిర్మిస్తున్నారని రామేశ్వరపల్లి, తండా ప్రజలు జెసిబితో రోడ్డుపై ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని, తొలగించే ప్రయత్నం చేశారు, అట్టి విషయం దేవునిపల్లి పోలీసులకు తెలియడంతో వెంటనే దేవుని పల్లి పోలీసులు వచ్చి రైతులకు సర్ది చెప్పి ఏదైనా ఉంటే ఇరువర్గాల వారిని పిలిపించి మాట్లాడించేంతవరకు ప్రహరీ గోడ నిర్మించనీయకుండా బాధ్యత తీసుకుంటామని చెప్పడంతో రైతులు అక్కడనుండి వెళ్లిపోయారు. రైతులకు అన్యాయం జరుగుతే మాత్రం ఊరుకునే ప్రసక్తి లేదని నిర్మల సొసైటీ ఆఫ్ ది ఫ్రాన్స్ సిస్టర్స్ జీవదాన్ కాన్వెంట్ వారు ప్రహరీ గోడ నిర్మిస్తున్నారని రామేశ్వరపల్లి, తండా ప్రజలు 15 పీట్ల రోడ్డు చూపించిన తర్వాతే పనులు చేయాలని అప్పటివరకు ప్రహరీ గోడ నిర్మించవద్దని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇట్టి విషయం పైన జిల్లా అధికారులు పోలీసులు కూడా రైతులకు అండగా ఉండాలని కోరారు.

# స్వర శ్రీ డాక్టర్ కొండలరావుకి ఘన సత్కారం




శేరిలింగంపల్లి. నీలగిరి వార్త

ఎవర్ గ్రీన్ దాండియా డాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం త్యాగరాయ గాన సభలో గ్రూప్ కమిటీ సభ్యులు సమావేశం జరిగింది అందులో భాగంగా ముఖ్య అతిథులుగా ఎంబిజి తిలక్ మూవీ ఆర్టిస్ట్ జ్వాల చక్రవర్తి ఈలపాట ఈశ్వర్ గార బి శ్రీనివాస్ బిజెపి మహిళ మండల అధ్యక్షులు పుట్ట విజయ బోరా శ్రీనివాస్ గౌడ్ స్వర జయలక్ష్మి పాల్గొన్నారు సమస్త అధ్యక్షులు టి రామకృష్ణ ఆధ్వర్యంలో దాండియా డాన్స్ భరతనాట్యం కళాకారులను గుర్తించి ఐడి కార్డు పంపిణీ చేయడం జరిగింది. రామకృష్ణ మాట్లాడుతూ కొండలరావు అటు కళా రంగంలోనూ ఇటు సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని కొనియాడారు ఇలాంటి వ్యక్తులు మంచి సమాజం కోసం అహర్నిశలు శ్రమిస్తారని అన్నారు మా సంస్థ తరఫున ఆయనకు సన్మానించుకోవడం కళలను సన్మానించుకున్నట్టే చెప్పారు.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ నాయకులు

## మైలవరపు ప్రవీణ్ కుమార్



నీలగిరి వార్త:-

ప్రముఖ వ్యాపారవేత్త బిజెపి అగ్ర నాయకులు మైలవరపు ప్రవీణ్ కుమార్ ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ నాయకులు

## టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్త.



నీలగిరి వార్త:-

తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ ప్రస్తుత టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# భాజపా రాష్ట్ర నాయకుడు డా. చికోటి ప్రవీణ్ కేంద్ర గనుల శాఖ మంత్రి, భాజపా నాయకుడు కిషన్ రెడ్డిని కలసి ఉగాది శుభాకాంక్షలు



నీలగిరివార్త ఎల్లారెడ్డి :-

ఈ మర్యాద పూర్వక భేటీ ఉగాదిని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలియజేసే ఒక శుభసందర్భంగా, తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగింది.

# బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడికి రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఎంకే ముజీబుద్దిన్ ఈద్గాపై రంజాన్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులతో పట్టణ నాయకులు ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం రంజాన్ శుభాకాంక్షలు తెలిపి అలింగణం చేసుకున్నారు. ఎన్ ఎన్ జి ఓ ఎస్ కాలనీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ముజీబుద్దిన్ స్వగృహంలో బీఆర్ఎస్ పార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు పట్టణ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువ, పూలమొక్క ఇచ్చి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ గైని శ్రీనివాస్ గౌడ్, గెరిగంటి లక్ష్మినారాయణ, పిట్ల వేణుగోపాల్, మాసుల లక్ష్మినారాయణ, సంగి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రహత్ అలీకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



దేవరకొండ నీలగిరి వార్త

రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలోని ముస్లిం సోదరులకు దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. దేవరకొండ పట్టణానికి చెందిన మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మొహమ్మద్ రహత్ అలీ నివాసంలో ఆయన కలిసి శుభాకాంక్షలు తెలియజేసి తేనేటి విందును స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మహమ్మద్ రహత్ అలీ ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించి తినేటి విందును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలునాయక్ మాట్లాడుతూ ముస్లిం సోదరులు నెల మాసం ఉపవాసాలు నిర్వహించి నేడు పండుగను జరుపుకుంటున్నారని వారి వారి కుటుంబాలలో అల్లా ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ, మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి, ఎంఎ సిరాజ్ ఖాన్ , డాక్టర్ వేణుధర్ రెడ్డి, ముక్కామల వెంకటయ్య గౌడ్, హనుమంతు వెంకటేష్ గౌడ్, దేవేందర్ ,పున్న వెంకటేశ్వర్లు, పొన్నె బోయిన సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

### తేనేటి విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణానికి చెందిన మహమ్మద్ అబ్దుల్ బాషిద్ నివాసంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆహ్వానించిన మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ ఇమ్రాన్, మొహమ్మద్ అబ్దుల్ బారి, మహమ్మద్ అబ్దుల్ బాక్రి ,లు ఎమ్మెల్యేలు శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం తేనేటి విందును అందించి గౌరవించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ బక్రీద్ పండుగలకు అబ్దుల్ బషీద్ నివాసంలో తేనేటి విందులో పాల్గొని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసే సంప్రదాయం అనేక సంవత్సరాలుగా కొనసాగుతుందని ఇలాంటి సాంప్రదాయాలకు ఆద్యులైన భాషిద్ కుటుంబానికి పర్వదినాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నరసింహ, ఎంఎ సిరాజ్ ఖాన్, మాజీ ఎంపీపీ పల్ల నరసింహారెడ్డి ,నల్లగాసు జాన్ యాదవ్, డాక్టర్ దూదిపాలవేణుధర్ రెడ్డి, ముక్కామల వెంకటయ్య గౌడ్, వి. దేవేందర్, కొండ్ర శ్రీశైలం యాదవ్, పున్న వెంకటేశ్వర్లు, హనుమంతు వెంకటేష్ గౌడ్, పొన్నబోయిన సైదులు, మారుపాకుల సురేష్ గౌడ్, వైయస్ కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

## తాడువాయి జిల్లాపరిషత్ హైస్కూల్‌లో 2008-2009 పదో తరగతిపూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త:మార్చి 31

మునగాల:మండలపరిధిలోని తాడ్వాయి గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలల్లో పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 2008-09 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థిని విద్యార్థులు పాఠశాల ఆవరణలో సమ్మేళనం జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు విద్యాబుద్దులు నేర్పిన పాండురంగచారి,పాషా,ఆనంద్ కిషోర్, సుబ్రహ్మణ్య, ఆహ్వానించి ఆశీర్వాదం పొందారు. అనంత రం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న పి. భూమయ్య ఎస్సై ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించినారు. మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో భూమయ్య దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రిమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, కామారెడ్డి జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రోహ శక్తులతో పోరాటంలో తనవంతు పాత్ర పోషించినందుకు అభినందనలు తెలియజేశారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 1989వ సంవత్సరంలో భూమయ్య పోలీసు కానిస్టేబుల్ గా జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 36 సంవత్సరాల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి రివార్డ్ లతో గౌరవించింది. ఎస్సై భూమయ్య ని చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాలధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.బి. ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వ్ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, భూమయ్య కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు పై స్పష్టత లేదు

### మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

నీలగిరి వార్త, సూర్యాపేట:-

హుజుర్నగర్ సభలో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి మండిపడ్డారు. సూర్యాపేటలో ఆయన మీడియాతో మాట్లాడుతూ రేవంత్ రెడ్డి భాషలో ఎలాంటి మార్పు రాలేదని, కెసిఆర్ పై అనుచిత వ్యాఖ్యలు చేశారని, ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి పచ్చి అబద్ధాలు, అవే అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 15 నెలలు గడిచినా కేసీఆర్ మాట లేకుండా సభ సాగట్లేదని, సోనియా గాంధీ 6 గ్యారంటీలను నమ్మి ప్రజలు మోసపోయారు తప్ప రేవంత్ రెడ్డి మాటలకు కాదని అన్నారు. కాలేశ్వరాన్ని కెసిఆర్ కు అప్పగిస్తే మూడు రోజుల్లో నీళ్లు ఇచ్చి చూపిస్తామని చెప్పిన ఎలాంటి స్పందన లేదని, మళ్ళీ రైతులకు కష్టాలు మొదలయ్యాయి. పంట పొలాల వద్ద కన్నీరు పెడుతున్నారని అన్నారు. కడుపుమండిన రైతులు, మహిళలు ప్రభుత్వానికి, రేవంత్‌కు శాపనార్థాలు పెడుతున్నారని, ప్రభుత్వం ఇస్తామన్న రుణమాఫీ లేదు, రైతుబంధు లేదు, బీమా లేదు, ప్రతిదీ మభ్యపెట్టి మోసం చేశారని విమర్శలు చేశారు. బోనస్ ఇవ్వాల్సి వస్తుందని అసలు ధాన్యమే కొనడం లేదని అన్నారు. వాన కాలంలో ఏ పంట ఎంత కొన్నారు, దొడ్డు రకానికి బోనస్ ఇస్తామని మాటమార్చి సన్నధాన్యానికి బోనస్ అన్నారని చెప్పారు. ఎంత ధాన్యం కొన్నారు ఎంత బోనస్ ఇచ్చారు అంటే సమాధానం లేదని విమర్శించారు. హుజూర్ నగర్ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దాలు చెప్పడం , మళ్ళీ కెసిఆర్‌ను తిట్టడం తప్ప మరేమి మాట్లాడలేదని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై విషం కక్కి ప్రజాక్షేత్రంలో బతకడం సాధ్యం కాదని అన్నారు. ఇంకా మూడేళ్లు అధికారంలో ఉంటారని తెలిసికూడా కాంగ్రెస్ ప్రభుత్వ తీరును ప్రజలు భయపడకుండా ఎండగడుతున్నారని చెప్పారు.

రబీ ధాన్యం కొనుగోలు చేసేందుకు ఇప్పటివరకు ఎలాంటి సమీక్షలు చేయలేదని, అసలు కొనుగోలు చేస్తారా లేదా తెలియదని, ఐకెపి కేంద్రాలు ప్రారంభం చేయలేదని, ధాన్యం కొనుగోళ్లపై వెంటనే ఒక ప్రకటన చేయాలని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా మేడిగడ్డ నుంచి 9000 క్యూసెక్కుల నీరును పారించామని, కన్నెపల్లి పంప్ హౌస్ బాగానే ఉందని



అధికారులు చెబుతున్నారని, అయినా నడిపించే సోయి ప్రభుత్వానికి లేదని విమర్శించారు. ఎన్ డి ఎస్ పి సాకుతో కాలేశ్వరం నీళ్లు రాకుండా అడ్డుకుంటున్నారని, చంద్రబాబు నిబంధనలు తుంగలో తొక్కి నీళ్లు తీసుకుపోతుంటే ఇక్కడి ప్రభుత్వానికి సోయిలేదని రైతులు మేలుకోవాలని, కాళేశ్వరం కొనసాగింపుకు మరో ఉద్యమం చేయాలని ఆయన అన్నారు.

## ఉగాది పురస్కార నంది అవార్డ్-2025 అందుకున్న కొర్ర కిషన్ నాయక్

### శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్‌చే సత్కారం

### అవార్డుపట్ల సంతోషం వ్యక్తం చేసిన కొర్ర కిషన్ నాయక్




దేవరకొండ నీలగిరి వార్త

ప్రభుత్వ పాలనలో పారదర్శకతను పెంపొందించి పరిపాలన వ్యవహారాలలో గోప్యాతను నివారించే ప్రభుత్వ పాలనా విధానాలను ప్రజల ముందు ఉంచేందుకు పౌరులకు కల్పించిన అద్భుత అవకాశమే సమాచార హక్కు చట్టం, సమాచారాన్ని ఇవ్వడం ప్రభుత్వం బాధ్యత అయితే సమాచారాన్ని పొందడం కూడా పౌరుల యొక్క హక్కు అని సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ అన్నారు. నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం డిండి మండలం కొత్త తండా కు చెందిన కొర్ర కిషన్ నాయక్ కు శనివారం నాడు హైదరాబాదు నాంపల్లిలోని శ్రీ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ లో శ్రీ విఘ్నేశ్వర ఆర్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి-2005 వ్యవస్థాపకులు %ఉ% రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్ కు 24 క్రాఫ్ట్స్ ఫిలిం ఫెస్టివల్ ఉగాది పురస్కారాలు అవార్డు-2025 ను సొసైటీ ఫౌండర్ చైర్మన్ సినిమా యాక్టర్ల చేతులు మీదుగా నంది అవార్డును అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ సమాజ పరిరక్షణ కోసం సమాజంలోని సామాన్య ప్రజలకు ప్రతి ఒక్కరికి ప్రశ్నించే అధికారం ఉండాలన్న ఆకాంక్షతో గత కొన్ని సంవత్సరాలుగా ప్రజల కోసం ప్రశ్నిస్తూ ప్రతి ఒక్క ప్రభుత్వ అధికారి ప్రజల కోసమే పని చేయాలని ప్రజల కోసమే చట్టాలు రూపొందించబడ్డాయని అని ప్రజల కోసమే తాను పనిచేస్తున్నాన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం పై 10 సంవత్సరాలుగా అవగాహనా కలిపిస్తూ,సోషల్ వర్కర్ గా పనిచేస్తూ నవ శకానికి నాంది పలుకుతూ సరికొత్త ఆలోచనలతో ప్రజల సమస్యల పరిష్కారానికై పాటుపడుతూ కులమతాలకు అతీతంగా రాజు బీద తేడా చూపక నిజాన్ని నిగ్గు తేల్చడానికి ముందుకెళ్తున్నామని అని ఆయన అన్నారు.ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారితనంగా పారదర్శకంగా ఉండాలని పార్లమెంటు ద్వారా సమాచార చట్టాన్ని తీసుకురా వడం జరిగిందని ప్రజాస్వామ్య భారతదేశంలో సమాచారం తెలుసుకునే హక్కు సామాన్యుని రాజ్యాంగబద్ధమైన హక్కుగా పరిగణిస్తూన్న సందర్భంలో భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టంపై ప్రజలు మరింత అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు. ఈ అవార్డుతో నాకు మరింత బాధ్యత పెరిగిందని ఈ అవార్డు స్ఫూర్తితోనే మరింత ముందుకెళ్తూ ప్రజలకు మరింత అవగాహన కల్పిస్తానని ఆయన పేర్కొన్నారు.

## వక్ఫ్ భోర్డు రద్దు చేయాలనే ప్రయత్నం రాజ్యాంగ వ్యతిరేకం

### బిజెపి కుట్రలను అడ్డుకుంటాము

### ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి



నీలగిరి వార్త, సూర్యాపేట:-

ముస్లిం ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన రాజ్యాంగ బద్ధమైన సంస్థ వక్ఫ్ బోర్డు ను రద్దు చేయాలనే కుట్రలను నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తుందని, భారత రాజ్యాంగాన్ని మార్చడానికి మతోన్మాద బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తుందని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. బిజెపి ప్రభుత్వ కుట్రలను అడ్డుకుంటామని అన్నారు. రంజాన్ పర్వదినం సందర్భంగా సోమవారం నాడు గాంధినగర్ ఈద్గా వద్ద జరిగిన ముస్లిం ల సామూహిక ప్రార్థనల అనంతరం ముస్లిం లకు ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి లు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనేక దశాబ్దాల నుండి భారతదేశంలో ముస్లింల ఆస్తుల పరిరక్షణ కోసం పనిచేస్తున్న చట్టబద్ధమైన వక్ఫ్ బోర్డు ను రద్దు చేయాలనే నరేంద్ర మోడీ ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు దేశవ్యాప్తంగా నిరసనలకు పిలుపునిచ్చిందని, వారి నిరసనలకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ మతసామరస్యం కాపాడడానికి కృషి చేస్తుందని, బిజెపి మాత్రం మతం ఆధారంగా దేశాన్ని విభజించి పరిపాలన చేస్తుందని అన్నారు.

రంజాన్ పండుగ సందర్భంగా సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని గాందినగర్ ఈద్గా వద్ద ప్రార్థనలకు వచ్చే ముస్లింల కోసం మంచినీటి సౌకర్యం, ట్రాఫిక్ నియంత్రణలను మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపాలిటీ సహకారంతో ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం సూర్యాపేట పట్టణంలోని ముస్లిం నాయకులు అంజద్ ఆలి, జహీర్, కరిముల్లా బేగ్, తన్వీర్ హుస్సేన్ నివాసాలకు వెళ్లి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలి



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

రాజీవ్ యువ వికాస పథకానికి వీలైనంత ఎక్కువమంది అర్హులు దరఖాస్తులు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం రాజీవ్ యువ వికాసం పథకంపై హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, రాష్ట్రంలోని దాదాపు 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, ఇతర వెనకబడిన తరగతుల నిరుద్యోగ యువత ఆర్థికంగా ఎదిగేందుకై ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలో నిరుద్యోగం తగ్గుతుందన్నారు. అర్హులైన వారు ఏప్రిల్ 5, 2025 లోపు దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు నిరుద్యోగ యువతకు అవగాహన కల్పించాలన్నారు. 50 వేల రూపాయల లోపు రుణం వంద శాతం మాఫీ, లక్ష రూపాయల లోపు రుణం 90 శాతం మాఫీ, లక్ష నుంచి రూ.2 లక్షల వరకు 80 శాతం రాయితీ. 2లక్షల రూపాయల నుంచి రూ.4 లక్షల వరకు 70 శాతం రాయితీ లభిస్తుంది. రాయితీ పోను మిగిలిన మొత్తాన్ని బ్యాంకు లోన్ల ద్వారా అందిస్తారు. ఈ పథకం కుటుంబంలో ఒక్కరికే వర్తిస్తుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షల లోపు ఉండాలని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ. 2 లక్షల లోపు ఉండాలన్నారు. అర్హులం దరూ దరఖాస్తులు చేసుకున్న తర్వాత సంబంధిత పత్రాలన్నింటినీ మున్సిపల్ లేదా ఎంపీడీవో కార్యాలయాల్లో అందించాలన్నారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి దేవేందర్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ లాలూ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకున్న ముస్లిం సోదరులు"

### మత పెద్దలతో ప్రార్థనలుచేస్తున్న ముస్లిం సోదరులు



మునగాల ప్రతినిధి (పాతకోట్ల నాగరాజు) నీలగిరివార్త: మార్చి 31

మునగాల: మునగాల మండల పరిధిలోని జగన్నాధపురం గ్రామంలో ఈద్ అల్. ఫితర్ యొక్క ఈపవిత్రమైన సందర్భంలో రంజాన్ పండుగ ప్రత్యేకమైన రోజు జరుపుకుంటున్న అల్లా యొక్క దయ ముస్లిం సోదరులు సత్యం ప్రేమ మరియుఐక్యత పదంలో నడిపించడానికి ప్రార్థి స్తున్నాం. హిందూ ముస్లిం భాయి భాయి అంటూ కలిసిమెలిసి ఉండాలని అల్లా అని కోరుకుంటున్నాము. గత కొంతకాలంగా ఈదుగా లేక మా పెద్దలు నడిగూడెం వెళ్లి అక్కడ నమాజ్ చేసుకొని వచ్చేవారు . అల్లా దయవల్ల ఈ రోజున మా గ్రామం జగన్నాధపురం లోనే ఈదుగా ఏర్పాటు చేసు కొనడం జరిగినది ఈ రోజున ముస్లిం సోదరులు కొత్తగా ఈదుగాఏర్పాటు చేసుకోవడం జరిగినది. అక్కడ ముస్లిం సోదరులు సహకారంతో 100 మంది రావడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముస్లిం పెద్ద (మోల్సాబ్) మసీద్ కమిటీ సదర్ షేక్ సైదా. కమిటీ సభ్యులు షేక్ ఖాదర్ సాబ్. షేక్ మీరావాలి. లతీబ్. %హాని%.నాగుల మీరా. షేక్ రంజాన్( టైలర్ ) షేక్ సయ్యద్ జానీ. షేక్ ఖాసిం సాహెబ్. షేక్ రంజాన్ (ఆటో). షేక్ న బి సాహెబ్. షేక్ నాగుల్ మీరా. షేక్ జాన్ సైదా. షేక్ నాగుల్ పాషా. ముస్లిం పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ సత్యంను కలిసిన కురుమ యువ చైతన్య సమితి నాయకులు



గట్టుప్పల్, నీలగిరి వార్త, ప్రతినిధి, మార్చి 31:

ఇటీవల ఎమ్మెల్సీగా సిపిఐ అభ్యర్థిగాఎన్నికైన నెల్లికంటి సత్యాన్ని వారి నివాసం లో సోమవారం కురుమ యువ చైతన్య సమితి నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బొక్కేను అందజేసి శాలువాతో సన్మానించారు. వీరిలో ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుండే వెంకటేష్, నల్గొండ జిల్లా అధ్యక్షులు రావుల ఐలయ్య, కార్యదర్శి రావుల రమేష్, బండారు శంకర్, మండల అధ్యక్షులు బండ శ్రీకాంత్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్రకు టీయూడబ్ల్యూజే (టీజేఎఫ్) కృతజ్ఞతలు

**- జర్నలిస్టుల రైల్వే పాస్ అంశాన్ని పార్లమెంట్లో లేవనెత్తినందుకు ధన్యవాదాలు తెలిపిన ఖమ్మం జిల్లా కమిటీ**

**- జర్నలిస్టులకు రైల్వే పాసులు ఇప్పించి రాయితీ లభించేలాగా కేంద్రంతో సంప్రదింపులు కొనసాగించాలని ఎంపీ వద్దిరాజు రవిచంద్రను కోరిన టీజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ**





ఖమ్మంనీలగిరి వార్త బ్యూరో మార్చి 31 :
గత కొన్ని సంవత్సరాలుగా రైల్వే పాస్ లేక జర్నలిస్టులు ఇబ్బంది పడుతున్నారని, జర్నలిస్టుల రైల్వే పాస్ పై రాజ్యసభలో ప్రస్తావించి రైల్వే పాస్ ఇప్పించే లాగా కృషి చేయాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ను ఖమ్మం జిల్లా టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) కమిటీ చేసిన విజ్ఞప్తి మేరకు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభలో జర్నలిస్టుల రైల్వే పాస్ పై ప్రస్తావించి జర్నలిస్టు పక్షాన గొంతు ఎత్తినందుకు ఖమ్మం జిల్లా టీజేఎఫ్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. 2018 నుండి రైల్వే పాస్ లోని 50% రాయితీని రద్దు చేసిందని, తిరిగి కొనసాగించే విధంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి టీఎస్ చక్రవర్తి తదితర జిల్లా కమిటీ సభ్యులు ప్రెస్ క్లబ్ కమిటీ, నగర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 31-
బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను ఖమ్మం బైపాస్ రోడ్డు రాపర్తి నగర్ లో కొలువైన శ్రీమత్ అభయాంజనేయ స్వామి ఆలయ ప్రధాన అర్చకులు నందుల శ్రీనివాసశర్మ కలిశారు. ఎంపీ రవిచంద్రను శ్రీనివాసశర్మ-వరలక్ష్మి దంపతులు సోమవారం ఉదయం కలిసి శ్రీరామ నవమి సందర్భంగా ఏప్రిల్ 6వతేదీన ఆలయం జరిగే కళ్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా శ్రీనివాసశర్మ ఎంపీ వద్దిరాజుకు తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనాలు పలికారు.

# రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఓగులాపూర్ సైలని బాబా దర్గాలో

**ప్రత్యేక పూజలను నిర్వహించిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి.**



పరకాల నీలగిరి వార్త.
దామర మండలం ఒగులాపూర్ సైలని బాబా దర్గా వద్ద రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఒకరి కొకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ తెలుపుకున్నారు ముస్లిం సోదర సోదరీమణులంతా రంజాన్ పండగ పర్వదిన వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని, పవిత్ర ప్రార్థనలతో అల్లా దీవెనలు పొందాలని అన్నారు. రంజాన్ పండుగ మానవులకు మార్గదర్శకం అని,సత్యాన్ని తెలిపే ఉపదేశం అన్నారు. ముస్లిం సోదరులు రంజాన్ పర్వదినాన్ని జరుపుకొని మతసామరస్యాన్ని చాటుకోవడం స్ఫూర్తిదాయకమన్నారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. రాష్ట్ర ప్రజలు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మతసామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

# ప్రజలు, విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా నిర్మాణాలు

**రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు టెండర్ పూర్తి**

**కనీస వసతుల కల్పనకు 28 వార్డులకు రూ.10 లక్షల చొప్పున నిధులు**

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**దాదాపు ఒక కోటి 36 లక్షల నిధులతో వీధి విక్రయ మార్కెట్ జోన్, సీసీ రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణాలకు భూమి పూజ**

**హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి
ప్రజలు, విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా వేములవాడలో వీధి విక్రయ మార్కెట్ జోన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ పట్టణంలో 80 లక్షల రూపాయలతో నిర్మించనున్న వీధి విక్రయ మార్కెట్ జోన్ పనులకు, 56 లక్షల 50 వేల రూపాయలతో పట్టణంలోని 11,12 వార్డుల్లో నిర్మించనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైనేజీలు నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ సోమవారం శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ మాట్లాడారు. వేములవాడ పట్టణంలో ప్రజలకు అందుబాటులోకి బైపాస్ రోడ్డులో కూరగాయల మార్కెట్లో రూ. 80 లక్షలతో 68 కూరగాయల స్టాల్స్ నిర్మిస్తున్నావని తెలిపారు. కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ చొరవతో ప్రజలు, మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారి కోరిక మేరకు నూతన నిర్మాణాలు చేపడుతున్నామని వివరించారు. ఎండాకాలం, వర్షాకాలం ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా హైదరాబాద్ లాంటి పట్టణాల్లో ఉన్న విధంగా స్టాల్స్ నిర్మిస్తున్నామని విప్ తెలిపారు. వేములవాడలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పట్టణాన్ని తీర్చిదిద్దుతామని స్పష్టం చేశారు. ఇందులో భాగంగానే ప్రజల అవసరాలకు అనుగుణంగా దుకాణాల సముదాయాలు, మార్కెట్ల నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రూ.56 లక్షల తో సీసీ రోడ్లు సైడ్ డ్రైన్ ల నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. వేములవాడ పట్టణంలో ఉన్న 28 వార్డుల్లో ప్రతి వార్డులో రూ. 10 లక్షలతో కనీస అవసరాలను దృష్టిలో ఉంచుకొని పనులను చేపడతామని పేర్కొన్నారు. భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు వేములవాడ పట్టణ ప్రజలతోపాటు రాజన్న భక్తులు సుదీర్ఘంగా ఎదురుచూస్తున్న మూడో బ్రిడ్జి నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. భూసేకరణకు రూ.6 కోట్ల నిధులు కేటాయించి కాంట్రాక్టర్లను ఒప్పించి పనులు ప్రారంభించామని తెలిపారు. రూ. 47 కోట్లతో రోడ్డు వెడల్పు చేయబోతున్నామని వివరించారు. రూ.76 కోట్లతో రాజన్న ఆలయ విస్తీర్ణకు ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయింది త్వరలోనే పనులు ప్రారంభించడం జరుగుతుందని విప్ వెల్లడించారు. రాజన్న దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామని తెలిపారు. వేములవాడ పట్టణానికి కొత్త శోభను తీసుకురావడానికి కృషి చేస్తున్నానని ప్రకటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన మంత్రులు పోన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు, అలాగే జిల్లా ఇన్చార్జ్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సహకారంతో మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని స్పష్టం చేశారు నిర్వాసితులకు ఏలాంటి ఇబ్బంది తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు గతంలో మళ్ళిపోయిన 20 కొట్ల వీటీడీఏ నిధులను తిరిగి తెప్పించి బద్ది పోచమ్మ ఆలయం వద్ద పనులను చేపడుతున్నామని గుర్తు చేశారు వేములవాడ పట్టణంలో జంక్షన్ అభివృద్ధికి కృషి చేస్తానని అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభ సంతరించు కునేలా నూతన పార్క్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు.

రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కాస్య విగ్రహాన్ని త్వరలోనే ఆవిష్కరించ బోతున్నామని ప్రకటించారు రూ.1 కోటి 50 లక్షలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, 80 లక్షలతో తిప్పాపూర్ వెళ్లే రోడ్డుకు ట్రాక్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందనీ వివరించారు కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, సెస్ డైరెక్టర్ నామాల ఉమ,పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,వైస్ చైర్మన్ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు సాగరం వెంకట స్వామి,మున్సిపల్ కమిషనర్ అన్వేష్ స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు టియుడబ్ల్యుజె (ఐజెయు) సన్మానం

**= జర్నలిస్టుల రైల్వేపాస్‌లపై రాజ్యసభలో గళం విప్పినందుకు ప్రత్యేక కృతజ్ఞతలు**



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 31
జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పున:రుద్ధరణపై ఇటీవల రాజ్యసభలో గళం విప్పడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రితో చర్చలు జరిపి 50శాతం రాయితీ ను తిరిగి కొన సాగించేవిధంగా క్రషి చేస్తున్న రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను సోమవారం ఖమ్మం నగరంలోని ఆయన స్వగ్రహంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ముఖ్య నేతలు కలిసి క్రతజ్ఞతలు తెలిపి మెమోంటోతో సత్కరించారు. కరోనా కు ముందు దేశవ్యాప్తంగా అక్రిడేషన్ కార్డు కలిగిన ప్రతి జర్నలిస్టులకు రైల్వే ఛార్జీలో యాభైశాతం రాయితీ సౌకర్యం ఉండేది. కరోనా అనంతరం ఈ రాయితీని కేంద్ర ప్రభుత్వం ఎత్తివేసి రైల్వే పాస్ ల జారీ చేయడాన్ని కూడా నిలిపివేశారు. ఈవిషయంపై టియుడబ్ల్యుజె (ఐజెయు) పలు మార్లు ఎం పి వద్దిరాజును కలిసి విన్నవించడం జరిగింది. దీనికి స్పందించిన వద్దిరాజు ఇటీవల రాజ్యసభలో ఈ అంశాన్ని లేవనెత్తి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకొచ్చారు. రాజ్యసభలో ప్రస్తావించడమే కాకుండా కేంద్ర రైల్వే శాఖ మంత్రి ఆశ్వీని కుమార్‌తో ప్రత్యేకంగా భేటి అయ్యి జర్నలిస్టుల రైల్వే రాయితీ గురించి ప్రత్యేకంగా వివరించి చెప్పారు. రైల్వేలో ప్రయాణించే వారందరికి టిక్కెట్ ధరలో 50శాతం తగ్గించి అందిస్తున్నామని మంత్రి వివరించగా జర్నలిస్టులకు ఆ యాభై శాతంలో మరో 50శాతం రాయితీ కల్పించాలని వద్దిరాజు విపులంగా వివరించగా దానికి కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తం చేశారు. ఈ రాయితీ సౌకర్యాన్ని పున:రుద్ధరించేంత వరకు కేంద్రం పై వత్తిడి తీసుకొస్తానని ఈ సందర్భంగా వద్దిరాజు జర్నలిస్టులకు వివరించారు. రైల్వే సౌకర్యంతో పాటు జర్నలిస్టులకు ఏ అవసరం వచ్చినా తాను ముందు ఉంటానని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం తాము కూడా క్రషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణు గోపాలరావు, ఆంధ్రజ్యోతి బ్యూరో ఇంచార్జ్ ,జిల్లా నాయకులు నల్లజాల వెంకట్రావు, జిల్లా ఉపాధ్యక్షులు మైనోద్దిన్, నగర కమిటి అధ్యక్షులు మైసాపాపారావు, కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 31
ముస్తఫా నగర్ 18,వ డివిజన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి గారు ఇటీవల ప్రమాదానికి గురైన కాలుకు ప్యాచర్ అయిన విషయం తెలుసుకొని వారిని వారి స్వగృహం లో పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొన్న ముఖ్య నాయకులు...





ఖమ్మం నీలగిరి వార్త బ్యూరో మార్చి 31
పవిత్ర రంజాన్ మాసం ఈద్-ఉల్-ఫితర్ పండుగ సందర్భంగా ఖమ్మం గొల్లగూడెం లోని ఈద్గా లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరావు గారు పాల్గొన్న ముఖ్య నాయకులు...

# క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న చిన్నారికి 5 లక్షల ఎల్ ఓ సి అందజేత

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.
అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ, రెడ్డి కాలనీకి చెందిన %వీస%. నజీం అహ్మద్ కుమారుడు ఆదిల్ అహ్మద్ కు వైద్య చికిత్స కోసం హైదరాబాద్‌లోని %వీచీజీ% క్యాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స నిమిత్తం సిఎంఆర్ఎఫ్ ద్వారా 5 లక్షల రూపాయల విలువైన ఎల్‌ఓసిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య మంజూరు చేయించారు. ఈ మేరకు సోమవారం హన్మకొండ, కనకదుర్గ కాలనీలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబానికి ఎల్‌ఓసి అనుమతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎల్‌ఓసిని మంజూరు చేయించిన ఎంపీ డా.కడియం కావ్యకి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గతంలోను బాలుడి పరిస్థితిని చూసి చలించిన ఎంపీ డా.కడియం కావ్య కడియం ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయాన్ని అందజేశారు.



ప్రస్తుతం బాలుడి ఆరోగ్య పరిస్థితిని ఫోన్ ద్వారా వైద్యులను అడిగి తెలుసుకున్న ఎంపీ మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు.

# నూతన మోడల్ కూలర్ల ఆవిష్కరణ




వరంగల్ సిటీ నీలగిరి వార్త.
ఐదు సంవత్సరాల గ్యారెంటీతో కెన్ స్టార్ కంపెనీ తయారుచేసిన నూతన మోడల్ కూలర్లను సోమవారం వరంగల్ లో ఆవిష్కరించారు. ఇప్పుడు ఇక ఫ్యాన్ ఖర్చుతోనే ఎయిర్ కూలర్ ను వినియోగించుకోవచ్చునని కెన్ స్టార్ కంపెనీ ప్రతినిధి కృష్ణ పేర్కొన్నారు. 105 లీటర్లు, 70 లీటర్ల వాటర్ కెపాసిటీతో, రిమోట్ కంట్రోల్ తో పనిచేసే రెండు కొత్త మోడల్స్ ను వరంగల్ లోని భద్రకాళి ఫర్నీచర్స్ షోరూంలో లాంచ్ చేసినట్లు ఆయన తెలిపారు. భద్రకాళి ఫర్నీచర్స్ యజమాని గుండా వంశీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఈ రెండు కొత్త మోడల్ కూలర్లను ఇన్స్టాగ్రామ్ ఇన్ఫ్లుయెన్సర్లు వరంగల్ శివ, వరంగల్ చక్రిల చేతుల మీదుగా ఆవిష్కరించారు. కూలర్ బుకింగ్ కొరకు 8520052599 కాల్ చేయాలని వంశీ సూచించారు.

# సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నర్సంపేట నీలగిరి వార్త.
వరంగల్ జిల్లా నర్సంపేట మండలం గురిజాల గ్రామంలో సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి ప్రారంభించడ మైనది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం నిరుపేదలకు ఒక వరం అన్నారు. నియోజకవర్గంలో 2,59,148 మంది ప్రజలకు ఆరు కిలోల చొప్పున సన్నబియ్యం అందించనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాన్ని ప్రారంభించడం వలన కేవలం నియోజక వర్గంలో నెలకు దాదాపు 9 కోట్ల 45 లక్షలు ప్రభుత్వం ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెల్ల రేషన్ కార్డు కలిగిన బీపీఎల్ కుటుంబంలోని ప్రతి సభ్యునికి దొడ్డు బియ్యానికి బదులు సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ పథకం ద్వారా అరులైన నిరుపేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సింది జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, నర్సంపేట తహసిల్దార్ రాజేష్, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలాయి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# హనుమకొండ ఈద్గాని సందర్శించిన సిపి

హనుమకొండ నీలగిరి వార్త.
రంజాన్ పర్వదిగాని పురస్కరించుకొని హనుమకొండ బొక్కలగడ్డ ఈద్గాను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ కమిషనర్ పరిశీలించడంతో పాటు రంజాన్ ప్రార్థనలు ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవాల్సిన చర్యలు సీపీ అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ కమిషనర్ వెంట హన్మకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇన్స్ స్పెక్టర్ సతీష్, సీతా రెడ్డి వున్నారు.



